సి. బీక్. ఎనీమియా క్యూర్
(కిట్రాద)
[illegible]
కావలసినవారు - ఇది పాండువు, ఊబ్బసు, [illegible]
[illegible]
అల్పరక్తము. 40 [illegible] రు. 2-8-0
ధన్వంతరీ ఔషధాలయం, బాపట్ల

ఆంధ్రపత్రిక.

"SCABIOL"
AN IDEAL REMEDY FOR ALL SKIN DISEASES.
స్కేబియాల్
అన్ని, ఉప్పుగుడ్డలు, మొటిమలు, ఊస్సు మరియు చర్మవ్యాధులకు అద్భుతమైనది.
అంతట దొరకని యెడల వ్రాయండి:
ది మధురి కాటేజ్ ఇండస్ట్రీస్,
80, [illegible] మధురై.

The Andhra Patrika, Madras. | Regd. No: 1118 | Vol 32. | THURSDAY, 21st June, 1945. | No. 68. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

"భారతదేశ స్వాతంత్ర్య సమరచరిత్రలో ఒక అధ్యాయం సమాప్తం"

"దాస్యశృంఖలా విచ్ఛేదనకు పూనుకోని వాడు పశువుకంటె అధముడు"

ప్రార్థనా సమయంలో మహాత్ముని అమోఘ వాక్కు

"దాస్యంలో పడివుండడం పురుషలక్షణం కాదు"

పంచగని, జూన్ 19: గాంధీమహాత్ముడు పంచగని వదిలి వెళ్లిపోయే సందర్భములో పంచగనిప్రార్థన సంఘమును ఉద్దేశించి ఉపన్యసించినారు. ఆ ఉపన్యాసాంశము.

"నేను ఇక్కడ ఈ మాసాంతమువరకున్నూ ఉండాలనుకొన్నాను. తొలకటితలనే దైవము ఒకటితలుస్తాడు. క్రిస్మాస్ పాటా (పార్కు ఆడపిల్లలు హైస్కూలు క్రిస్మాస్)ను నేను అభినందిస్తున్నాను. ఏమంటే ఈ హైస్కూలు హాలును నా ప్రార్థనలకు ఉపయోగించుకోడానికి అంగీకరించినారు. అంతేకాదు ఈ పాఠశాల ఆడపిల్లలు మధురస్వరములతో ప్రతి సాయంత్రమూ వివిధ ఆధ్యాత్మిక గ్రంథాలలోనుంచి దివ్యవిషయాలు చదివి వినిపించినారు. ఈ హాలు నాకు ప్రార్థనామందిరము అయిపోయింది. పగలంతా అనుభవించిన మనోవ్యథ సాయంత్రము ఇక్కడ తొలిగిపోయ్యేది. ప్రశాంతచిత్తత లభ్యము అయ్యేది. ఇందుకు ప్రతిఫలముగా నేను ఇవ్వగల్గింది ఏమీలేదు. ఆశీర్వాదములు మాత్రము చెప్పగలను.

ధర్మరాజ్య స్థాపనము

ఏపనికోసము అయితే ఈపర్వత ప్రాంతాలకు వచ్చినానో ఆపనిమీదనే తిరిగి వెళ్లిపోతున్నాను. ఆపని ఏమిటంటే హిందూదేశస్వాతంత్ర్య సంపాదనము. నేను 125 సంవత్సరాలు జీవించినా, ఈ క్షణలేశములో చనిపోయినా దేహారోగ్య నిమిత్తము పర్వతప్రాంతాలలో నివాసము ఏర్పరుచుకొన్నా "నాబాంధిలో ఊపిరి పీలుస్తూఉండేటంతవరకున్నూ ఆడికొల్కాటే (హిందూస్వాతంత్ర్య సంపాదనము ఒక్కటే) నాకోల్కి, స్వాతంత్ర్యము అంటే రాజకీయ స్వాతంత్ర్యము అని కాదు నాఅభిప్రాయము. ధర్మరాజ్యస్థాపనము నాసంకల్పము. ఈధర్మ స్వర్గధామము కావలెను. సత్యమూ అహింసా నిత్యజీవనములో ప్రతి విషయములోనూ పాటించవలెను. అట్లా సాధ్యము అయినాకే ఈవిశాలదేశములో అన్నాగురులైన జనతకు స్వాతంత్ర్యము అనేది సిద్ధిస్తుంది.

దేవప్రార్థనకోసము ఇక్కడ సమావేశము అయ్యేవారు ఖులాసాకోసమూ దిలాసాకోసమూ సమావేశము కావలసిన లేదు. నేను సమర్థతతో నా సనిని సాగించడాని కోసము దైవప్రార్థన చేయడానికి మీరందరూ వచ్చినారు. నేను ఆసించే స్వాతంత్ర్యము దైవకార్యము. జ్ఞానసిగా జీవించడము అమానుషము. జ్ఞానిస అయిన వాడు తన స్థితిని గుర్తించి-లేక జ్ఞాన్ని పెంపొందించుకొంటి వేయడానికి ప్రయత్నము చేయకపోతే ఆ జ్ఞానిస పశ్యమృగము కన్న అధము నిన్నమాట. హృదయ పూర్వకముగా దైవాన్ని ప్రార్థించేవాడు ఎవడున్నూ జ్ఞానిసగా ఉండడానికి అంగీకరించలేడు.

'నమ్మకము నా స్వభావం'

కనీసము ఈమారు అయినా హిందూ స్వాతంత్ర్య సంపాదనము పన్ని హితము అపుతూ ఉందని ప్రతివారూ అంటున్నారు. ప్రతిదీ నమ్మకము నా స్వభావము. ప్రతిప్రగటనను దానివిూద ఎంత విలువవేసి ఉంటుందో అంతే విలువ అని నమ్ముకున్నాను. ఏది ఏమయినప్పటికిన్నీ మానవుల మాటలు నమ్మకముకన్నా దైవాన్నే విశ్వసించవలెను. మనము ఆందరమూ అరిషడ్వర్గానికి బానిసలము. ఆ అరిషడ్వర్గాన్ని జయిస్తే విజేతయిల క్రింద బానిసత్వాన్ని జయించినవారము అవుతాము.

ఖాన్ సోదరులు బొంబయిరారు

పెషావరు, జూన్ 19: పశ్చిమోత్తర రాష్ట్ర నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కానీ ప్రధానమంత్రి డాక్టరు ఖాన్ సాహెబ్‌కానీ బొంబాయిలో జరిగే వర్కింగుకమిటి సమావేశానికి బయలుదేరి వెళ్లదలచుకోవట్లు తెలుస్తూ వుంది.

వర్కింగుకమిటివారి నిర్ణయాన్ని వారుభయులకున్నూ తెలియజేస్తారు. ఖాన్ అబ్దుల్ గఫార్ తన రాష్ట్రములో దక్షిణ జిల్లాలలో సంచారము చేయడానికి బయలుదేరారు.

అజాద్ కలకత్తా స్వాగతము

కలకత్తా, జూన్ 19: కలకత్తాకార్పొరేషన్‌వారు మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌కు పౌరస్వాగతము ఆజూన్ అంగీకరించిన రోజున చెప్పదలచినారు.

"కాంగ్రెస్‌వారు సిమ్లా వెళ్లవచ్చు"

గాంధీగారి అనుమతి

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 19: "బహిష్కరింపబడిన కాంగ్రెస్ వారులు సిమ్లా సమావేశంలో నిరాక్షేపణీయంగా పాల్గొనవచ్చునని మహాత్ముడు స్పష్టపరచినట్లు తెలుస్తున్నది. సిమ్లా సమావేశంలో పాల్గొనినంతమాత్రాన ప్రభుత్వ ప్రతిపాదనలను అంగీకరించినట్లు కాదు కాబట్టి, ఆహ్వానాలు వచ్చిన కాంగ్రెస్‌వారందరూ సిమ్లా వెళ్లవచ్చునని తాను సలహా ఇస్తున్నానని మహాత్ముడు వేవెల్‌కు కొత్త తంతివార్త ద్వారా తెలిపాడట. జూన్ 24వ తేదీన వ్యక్తిగత సంభాషణలు జరపడానికి సంపిన ఆహ్వానాన్ని తాను అంగీకరిస్తున్నట్లు మహాత్ముడు వేవెల్‌కు తెలియజేశాడని పంచగనివార్త.

రెండవ అధ్యాయం ప్రారంభమైనదని పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

బొంబైకి గాంధిజీ ఆగమనం

బొంబై, జూన్ 20: మహాత్ముడు ఆయన పరివారమూ "డక్కర్ స్టోర్" లో ఈ ఉదయం ఇక్కడికి చేరారు. గాంధిజీ దాదర్ స్టేషను వద్దనే దిగి కారులో సరాసరి బిర్లా భవనానికి వెళ్లారు.

దేశాయి స్మారకనిధి

బొంబయి, జూన్ 19: మహాదేవ దేశాయి స్మారకనిధి బొంబాయి ఉపసంఘమునకు జూన్ 18 తేదీవరకు చేరిన విరాళములు 90,700 రూపాయలకు మించినవి. అ. ప్రె.

"కాంగ్రెస్ అప్రతిహతం; అజేయం"

"స్వాతంత్ర్యం సిద్ధించేవరకూ పోరాడాలి"

ఆనందభవనంవద్ద అఖండసన్మానం: జవహర్లాల్ నెహ్రూ గంభీరోపన్యాసం

వేవెల్ ప్రతిపాదనల ఎడమౌనం

పండిట్ జవాహరిలాల్ నెహ్రూ ఆనందభవనం వద్దకురాగానే ఆయనకు అఖండమైన సన్మానం జరిగింది. ఆసన్మాన సందర్భములో ఉపన్యసిస్తూ, కాంగ్రెస్ అప్రతిహతమైనదనీ, అజేయమైనదనీ, ఈ మహాసంస్థను అణచివేశారనీ, నిర్జీవంచేశారనీ కొందరనే మాటలు నమ్మడానికి వీల్లేదనీ పండిట్ నెహ్రూగారు తెలియజేశాడు. "భారతస్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక అధ్యాయం సమాప్తమైంది, మా విడుదలతో రెండవ అధ్యాయం ప్రారంభమైంది," అని కూడా అన్నాడు.

ప్రజలు ఈనాడు ప్రదర్శిస్తున్న ఉత్సాహానీ బట్టిచూస్తే, 1942 నాటి ఆగస్టు సంఘటనలు జ్ఞాపకం వస్తున్నవని చెబుతూ, దేశస్వాతంత్ర్యంకోసం త్యాగాలు చేసి ప్రాణాలు అర్పించిన వీరవుంగవులకు తమ నమోవాకములను అర్పించారు.

అలహాబాదు, జూన్ 18: "కాంగ్రెసు అంచివేయబడినదనిన్నీ, నిర్జీవమైనదనిన్నీ కొందరనుకున్నారు. ఈ మాట లెన్నటికి నమ్మకూడదు. నేడు మీరు నాకొసంగిన జీవనము, లక్నోలో నేను పొందిన సత్కారము నా నమ్మకమును దృఢపరచుచున్నవి." అని తనకు స్వాగతమొసంగ ఆనందభవనమువద్ద సమావేశమైయుండిన కొప్ప జనసమూహము నుద్దేశించి హిందూస్థానీలో ఉపన్యసించుచు పండిత జవహర్లాల్ నెహ్రూగారు చెప్పిరి:

నేడు ప్రజలుచూపిన ఉత్సాహాతిశయము 1942 నాటి ఆగస్టులో జరిగిన సంఘటనలను జ్ఞాపకముచేయుచుండెనని చెప్పుచు పండితు డిట్లనెను: ఆ సంఘటనల వివరములు నాకు తెలియవు. అవియెట్టివైనను, నా దేశస్థులు చేసినవి కప్పయినను, ఒప్పయినను, దేశస్వాతంత్ర్యమునకై తమప్రాణములను అర్పించిన వీరపుంగవులకు నమోవాకము లర్పించుచున్నాను. స్వాతంత్ర్యము సాధించు మహోద్దేశముతోనే పోరాడియుండినట్లియు, పోరాడుచున్నట్లియు, అసంఖ్యాక సోదర పౌరులకును, నారాష్ట్రప్రజలకును, నాదేశ ప్రజలకునుగూడ వినమిర శిరస్కుడనగుచున్నాను. వారిని అభినందించుచున్నాను. బాలియా, అజాగఢ్, గోరఖ్‌పూరుజిల్లాల ప్రజలుచేసిన మహాకార్యములను, అనుభవించిన అనేక కష్టములను నేను వినియున్నాను. వారికి ధన్యవాదములు సమర్పించుచున్నాను. వారి కష్టములు, వారి త్యాగములు, వారి ధైర్య సాహసముల స్వాతంత్ర్య సమర చరిత్రలో ఉజ్వలమైన ఒక అధ్యాయముగా వెలయును.'

వర్కింగ్ కమిటీసభ్యులు విడుదల విషయమై ప్రస్తావించుచు పండితు డిట్లు చెప్పెను: భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక అధ్యాయము సమాప్తమైనదని నేను అంగీకరించెను. మా విడుదలతో క్రొత్త అధ్యాయము ప్రారంభమైనది ఏమను, ప్రాయవలసిన పంక్తు లెంతో కలవు. దేశస్వాతంత్ర్యము సాధించుటకు పంచము కంకణము కట్టుకొనియున్నాను. ఆ ఆశయము నెరవేరువరకు మనము పోరాడవలసి యుండును. ఈ కారణముచేత, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఏడ్గురు విడుదలయైనంత మాత్రమున మన కర్తవ్యంతగ్గు వాంఛనీయమైన స్వాతంత్ర్య గమ్యస్థానమునకు బోవు బాట నిష్కంటకము కాజాలదు.'

పండితుడు వారలు పథకము విషయమైనూ ప్రస్తావించెను. కాని అందుపై యేమియును చెప్ప నంగీకరింపలేదు. 'దానిపై నేను ఒక అభిప్రాయమునకు రాలేదని గాదు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ యందలి యితర సభ్యులతో అభిప్రాయములు మార్పుకొనకుండ యేదేని చెప్పుట వివేకము కాదు.'

జాతీయ పోరాటములో విద్యార్థులు చేసిన పనిని ప్రశంసించుచు పండితుడు ఉపన్యాసము పూర్తిచేసెను. 'ఈ పిల్లలను, వారి ఉత్సాహాన్ని తెలియ ప్రకటనమును చూచినప్పుడు నా మనస్సు కరిగిపోవుచున్నది. పెద్దవారైనప్పుడు వారు చూపిన ధైర్యధీరతలు దేశోదయమును వీక్షించగలరని ఆశించుచున్నాను.' (అ. ప్రె.)

"దేశంవదలి ఇప్పుడు రాలేను"

ప్రముఖుల సందేశాలకు నెహ్రూ సమాధానం

అలహాబాదు, జూన్ 19: ప్రపంచమునందలి అన్నిభాగములనుండియు వచ్చిన శుభాశీర్వచన అభినందన సందేశములకు కృతజ్ఞత తెలుపుచు పండిత జవహర్లాల్ 'ప్రెస్'గా రొక ప్రకటన గావించుచున్నారు: చెరసాలనుండి విడుదలయైన నాటినుండి నిరంతరముగా ప్రయాణము చేయుచుండుటచేత వానికి తాను ప్రత్యేకంగా సమాధానములు వ్రాయ వీలుకాకపోయెనునియు, మూడుసంవత్సరము లయిన తరువాత తన స్వగృహములో ఒక్కరాత్రి మాత్రము గడప వీలయ్యెననియు చెప్పుచు తన మనస్సును ఆర్ద్రముచేసిన సందేశము లన్నిటికి ఆయన యిందుమూలముగ కృతజ్ఞత తెలుపుచున్నాడు. "సంటనే తమ దేశము రావలెనని కోరుచు అమెరికావారు వలె మిత్రులనేపలు నాకు కేబులువార్తలు పంపిరి. మిత్రదేశములధ పూర్తికాకముందే శాన్‌ఫ్రాన్సిస్కో చేరుటగూడ అసంభవము. ప్రపంచమునందలి వివిధభాగములవారు సద్భావమునను, పరస్పర సహకార భావమునను వుండుట పైభవిష్యత్తు ఆధారపడియుండునని నేను సంపూర్ణముగా గ్రహించుచున్నాను. ఇట్టి సద్భావమును పరస్పర సహకారభావమును పెంపొందించుటకు యెచ్చట వున్నను సరే నేను చేయగలిగినదంతయు సంతోషపూర్వకముగా చేసెదను. కాని ప్రస్తుతము, భారతదేశములో వుండి పనిచేయుటయు, ఇన్ని దీర్ఘసంవత్సరములనుండి కష్టములు అనుభవించి, ఇంకను అంధకారమునుండి బయటబడని నా దేశప్రజలలో పనిచేయుటయు నా విధ్యుక్తమై యున్నది. అమెరికను మిత్రులు ఈ విషయమును గ్రహించెదరని ఆశించుచున్నాను. వీలైనప్పుడు వారి ఆహ్వానమును తంతోషపూర్వకముగా అంగీకరించెదను అని పండిత నెహ్రూగారు తెలుపుచున్నారు. (అ. ప్రె.)

వేవెల్ పథకం భగ్నమైతే ఏమిటి?

జపాన్ యుద్ధాంతంలోగా పోరాటం ఉండదు

రాష్ట్రపతి ఆజాద్ వివరణ

కలకత్తా, జూన్ 20: కాంగ్రెస్ అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 'ప్రెస్‌మన్' విలేఖరితో మాట్లాడుతూ ఇట్లు అన్నాడు: కొత్త కార్యవర్గానికి సభ్యులను ఎట్లా ఎంచుకొంటారో వైస్రాయి ప్రతిపాదనలలో ఏమీలేదు. సిమ్లా సమావేశానికి హాజరయ్యేవారు సంయుక్తంగా వారిని ఎంచడం జరిగేటట్లయితే అభ్యంతరం ఏమీ ఉండదు. అట్లా కాకుండా ఏసంస్థ అయినా కొంతమంది సభ్యులను ఎంచవలెనని పట్టుబడితే పథకం నెరవేరడం కష్టం.

కలకత్తా, జూన్ 20: రాష్ట్రపతి మౌలానా అజాద్ స్టేట్స్‌మన్ పత్రికకిచ్చిన ఇంటర్వ్యూలో ఇలా తెలిపారు:

వేవెల్ పథకం భగ్నమయే పక్షంలో కాంగ్రెసు కర్తవ్యపాలనకోసం జపానుయుద్ధాంతంలోగా ఎలాటి ఉద్యమమూ సాగించకూడదని నా అభిప్రాయము అర్థశాస్త్రము పోరాడిన తర్వాత ఈనాడు కాంగ్రెసు, దేశాన్ని లక్ష్యానికి అనతిదూర ప్రాంతంలో తీసుకువచ్చింది. అవసరమైతే ఇక ముందుకు వేయవలసిన అడుగు యుద్ధాంతరం వేయడమనును అని మౌలానా ఆజాద్ చెప్పారు.

కేంద్రశాసనసభలోని రాజకీయపక్షాలను బట్టి ఆహ్వానించి ఉండవచ్చును. శాసనసభలో హిందూముస్లిం పార్టీలేదు కనుక హిందూమహాసభను నిర్గుణసభకుపిలిచిఉండకపోవచ్చునని ఆజాద్ అన్నారు.

అమృతబజారుపత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో ఇంకా జైలులోఉన్న దేశభక్తులను విడిపించుకొనడమే కాంగ్రెసు కార్యసంఘ ప్రథమ కర్తవ్యము. పవిత్ర కార్యమునని ఆజాద్ చెప్పారు. వారు విడుదలకాకుండా అనేక రాజకీయవిషయాలు నిర్ణయించటం కష్టమౌతుందన్నారు.

కార్యసంఘంవారికి అవసర మనిపిస్తే వేవెల్ ప్లాన్‌పై కార్యసంఘం నిర్ణయం తెల్పిన తరువాత అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశపరచవలసి ఉంటుందన్నారు. అ. భా. కాంగ్రెసు సంఘ నిషేధం ఇంకా తొలగలేదన్న సంగతి వారికి తెలుసును.

కార్యసంఘం నిర్ణయించేవరకు రాష్ట్రపతి వేవెల్ పథకాన్ని గురించి వ్యాఖ్యానించ దలుచుకోలేదు. వేవెల్ ప్లాన్ నిరాకరించే పక్షంలో కాంగ్రెసు ఏమి చేసేది ఉత్తరోత్రా యోచించవచ్చును. ఇప్పుడు ఇది అంతతొందర విషయం కాదన్నారు.

వేవెల్ పథకం కార్యసంఘంలో కూలంకషంగా చర్చిస్తారని ఆజాద్ చెప్పారు. అంత్యనిర్ణయం తేల్చేలోపల అనేక అంశాలు స్పష్టపడవలసి ఉంటుందని ఆజాద్ స్వాభిప్రాయము.

జాగ్రఫీ డిప్లమో పరీక్షాఫలితాలు

చెన్నపురి, జూన్ 20: ఏప్రిల్‌జరిగిన మద్రాసు విశ్వవిద్యాలయ పరీక్షాఫలితంగా జాగ్రఫీలో డిప్లమోకు 1 మొదలు 7 సెంబర్లవరకు ఉత్తీర్ణులైరి.

అజాద్‌కు ఆహ్వానం: జిన్నాచిరాకు

"ముస్లిం మతధర్మశాస్త్రం కూలంకషంగా తెలిసినవ్యక్తి మౌలానా ఆజాదే"

బొంబై నగరంలోని జాతీయ ఉర్దూపత్రికల హర్షం

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

బొంబై, జూన్ 18: మహాత్ముడు తెలిపిన ఆక్షేపణ ఫలితంగా వైస్రాయి వేవెల్, రాష్ట్రపతి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్‌ను కూడా సిమ్లా సమావేశానికి రావలసిందని ఆహ్వానం పంపించాడు. ఆజాద్‌ను కూడా ఆహ్వానించినందున ముస్లింవర్గాలు కొన్నిటిలో అనుకూల భావం మరికొన్నిటిలో ప్రతికూలభావం కనిపిస్తున్నది. బొంబైనుంచి వెలువడే "హిలాల్", "అత్మాల్" అనే రెండు జాతీయ ఉర్దూ దినపత్రికలూ వైస్రాయి నిర్ణయాన్ని హర్షిస్తూ వ్రాసినవి. ప్రస్తుత పరిస్థితిని సవ్యంగా పర్యాలోచనచేసి వ్యక్తపరచగల సామర్థ్యం ఒక్క ఆజాద్‌కు మాత్రమే వున్నదని ఈ పత్రికలు ప్రచురించినవి. ఇస్లాం మతధర్మశాస్త్రమంతా కూలంకషంగా తెలిసిన వాడు ఒక్క మౌలానా ఆజాదేనని మరెవరినీ తెలియదని ఉద్ఘాటించినవి.

ఇవేగాక జిన్నా దృష్టాన్ని బలపరిచే ఉర్దూపత్రికలు కూడా ఇంకా మూడు వున్నవి. ఆజాద్‌కు కూడా వైస్రాయి ఆహ్వానంపంపినందువల్ల జిన్నా కార్యభారం క్లిష్టమైందనీ ఈ పత్రికలు ఘోషిస్తున్నవి. ఏ కారణం చేతనైనా, సిమ్లా సమావేశాన్ని భగ్నపరచడంభావ్యం కాదని కూడా ఈ మూడుపత్రికల వాదన.

కాంగ్రెస్ నాయకుల ప్రకటనలలో సమాధానపరిచి కనబడుతున్నందుకు పశ్చిమ భారతదేశానికి చెందిన మితవాదులకూ, హిందూమహాసభకు, రాయిస్టులకూ ఆశాభంగం కలుగుతున్నది.

ప్రస్తుత పరిస్థితులలో సిమ్లా సమావేశానికి హాజరుకావన్నందువల్ల ప్రయోజనమేమీ పొందబోదనీ, అట్లా అన్నందువల్ల సామ్రాజ్యవాదాన్ని బలపరచి కులకక్షలకు దాహదం చేయడమే అవుతుందనీ ఘూలాభాయి దేశాయిగా రంటున్నారు. రాష్ట్రపతి ఆజాద్‌కు కూడా వైస్రాయి ఆహ్వానం పంపడం లీగ్ అధ్యక్షుడు జిన్నాగారికి కంటకంగానే వున్నది. ఇది వరలో ఏర్పడిన నీరసం ఇంకా పూర్తిగా వదలకపూర్వమే, సిమ్లా సమావేశాన్ని ఏదోవిధంగా చాయిదా వేయిద్దామని ప్రయత్నిస్తున్న ఈ సమయంలో ఆజాద్ కూ ఆహ్వానం వెళ్లడం జిన్నాగారికి చిరాకు కలిగించడంలో ఆశ్చర్యమే మీ లేదు. విడుదలై ఇల్లు చేరకేగానే అల్లుడు మరణించినందుకు పట్టాభిగారిపై అందరూ సానుభూతి చూపుతున్నారు. వర్కింగ్ కమిటీ సమావేశంలో వారు లేకపోవుండితీరాలి, కాబట్టి, డాక్టరు పట్టాభిగారు సమావేశానికి కొన్ని గంటలసేపైనా హాజరై తమ అమూల్యమైన సలహాను ఇస్తారని అందరూ ఆశిస్తున్నారు.

బొంబాయికి నాయకుల ప్రయాణం

అలహాబాద్ జూన్ 19: పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఈ రోజు ఉదయము బొంబాయికి కలకత్తానుంచి పోయే మెయిలులో బయలుదేరి వెళ్లినారు. వర్కింగు కమిటీ సమావేశముకొరకానే తిరిగి అలహాబాద్ వస్తామని నెహ్రూగారు చెప్పినారు.

డాక్టరు రాజేంద్రప్రసాద్—హరికృష్ణ మహతాబ్‌న్నూ ఆ మెయిలు బండిలోనే బొంబాయి ప్రయాణము చేసినారు.

శ్రీమతి సరోజినీనాయుడు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభికురాలగు శ్రీమతి సరోజినీ నాయుడుగారు నేడు మైదరాబాదునుంచి మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌లో యిచ్చటికి విచ్చేసిరి. ఘోషాలాభాయి దేశాయిగారిపినమున ఆమె బసచేయును.

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం పిన తర్వాత చాలాకాలం వరకు పిల్లలుకలుగని స్త్రీలు మా మందుకు వరసగా రోజు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు సంపకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA.
C. D. T. Post Box 34, DELHI.

రు 100 లు బహుమతి!



నా సమస్యలు, కృష్ణాజిల్లా, రమలాపురం కాపురస్తుడు. కొట్టె జగన్నాథరావు అనే బాబూరావు. వయస్సు 13, ఎరుపు చాయ, పొట్టిగా నుండును. క్రాపుతల. ఈ పుర్రవాడు ది 27-4-45 తారీఖున వెళ్లిపోయినాడు. ఎవరైనను సదరు పిల్లవానిని పట్టుకొని నాకు తెలియపరచిన పై బహుమతి యిచ్చెదను.

కొట్టె రాఘవరావు,
[illegible], గుంటూరు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ ఏకాదశి
1945 సం॥ జూన్ 21 గురువారం
శు॥ ఏకా ప 3-11 స్వా సా 6-39 వ
రా 12-43 మొ 2-28 కు.
శు॥ ద్వాదశి జూన్ 22 శుక్రవారం
శు॥ ద్వా సా 5-4 విశా రా 8-56 వర్జ్యం
రా 1-17 మొ 3-1 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ ఏకాదశి
గురువారము

భారతజాతీయకాంగ్రెస్

'కాంగ్రెస్ పూర్తిగా అణగారి పోయినదనీ, విగతజీవియై కూలి పోయినదనీ కొందరు అంటున్నారు. మీరు ఆమాటలను నమ్మకండి' అని పండిత జవహర్‌లాల్ నెహ్రూ అలహాబాద్ ప్రజల సత్కారమును స్వీకరించుచూ హెచ్చరించినారు.

కాంగ్రెస్ సంస్థను విచ్ఛిన్నం చేయాలనీ, కాంగ్రెస్ నాయకత్వమును అణచివేయాలనీ, బ్రిటిష్ ప్రభుత్వము భారతదేశములోని తమ తాబేదారుల ద్వారా గత పాతిక సంవత్సరములుగా ప్రయత్నించుచునే ఉన్నది. అమానుషమైన, అనాగరికమైన చర్యలు, క్రూరమైన, కఠినమైన శాసనములు బ్రిటిష్ అధికారుల అభీష్టముల సిద్ధింపచేయలేక పోయినవి. రౌలెట్ శాసనము ఏమీ సాధించలేకపోయినది. జలియన్ వాలాబాగ్ ఘోరతంత్రములు "భారత ప్రభుత్వమును" శక్తివంతము చేయలేక పోయినవి. దేశవ్యాపిత దౌర్జన్యములు, నాయకుల నిర్బంధములు, అన్నీ భారతీయుల స్వాతంత్ర్యవాంఛను గాఢ మొనర్చుటకు, జాతీయోద్యమమును బలిష్ఠ మొనర్చుటకు మాత్రమే ఉపకరించినవి.

తిరిగి ఈనాడు కాంగ్రెసును కేవలం సవర్ణహిందూసంస్థగా స్థిరపరచవలెనని, రాజకీయతత్వం లేకుండా చేయవలెనని వేవెల్ ప్రయత్నించుచున్నాడు. ఇదన్నీ వీరి పూర్వీకుల ప్రయత్నములవలెనే విఫలముకాక తప్పదు. భారతప్రజానీకంలో ఈ నాడు కాంగ్రెసుకుగల బలం కులమతాభిమానములవల్ల లభించిందికాదు. సర్వజనపక్షా, స్వాతంత్ర్యపోరాటము, ప్రజాసేవలవల్లనే కలిగింది. వీటిని విసర్జించి ఈ నాడు కాంగ్రెసు గత ఆరుద శాబ్దముల చరిత్రను తిరిగి వ్రాసికొన నిచ్ఛగించదు. సంపూర్ణ స్వాతంత్ర్యము సిద్ధించువరకూ కాంగ్రెసు తన జాతీయవిధానమును, రాజకీయ పోరాటమును విరమింపదు.

దిగంబర ఫకీరని బ్రిటిష్ ప్రధాన మంత్రులు భారత జాతీయ నాయకుని హేళనచేయవచ్చును. నామఘాపాలు చేకుంజా చేస్తామని శపథములు చేయవచ్చును. భారతదేశమును కత్తితో జయించినాము, కత్తితోనే పాలించుతామని ఇండియా కార్యదర్శులు బింకములు పలుకవచ్చును. కాని ఇంగ్లండులో ఏవి సిద్ధించే సంకల్పములు కావు. ఒక పెల్హింగ్‌డన్ గాంధీజీని నిర్బంధించి రాకరించవచ్చును. ఒక లిన్‌లిత్‌గో మహాత్ముని మంచి మాటలు మన్నింపక బందీచేయవచ్చును. కాని ఏనాటికైనా బ్రిటిష్ ప్రభుత్వము ఆ గాంధితోనే జాతీయ కాంగ్రెస్‌తోనే వ్యవహరించవలసివస్తుంది. అది అనివార్యం.

పరాధీన ప్రజల స్వాతంత్ర్య నాంధ్ర రక్తస్రవంతులలో పవిత్రమై అమరత్వమును పొందినది. మరఫిరంగుల కాల్పులుగాని, సైమానిక దళముల విధ్వంసక చర్యలుగాని 'రక్షక' భటుల లాఠీ దెబ్బలుగాని మానవ హృదయంలో హత్తుకొని పోయిన స్వాతంత్ర్య కాంక్షను నిర్మూలింపజాలవు. అన్నింటినీ ఎదుర్కొని మొక్కవోక సుస్థిరముగ నిలచి ఉన్నది.

1942 ఆగస్టు 9 వ తేదిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ గావించిన నిర్ణయం ఫలితముగా భారత స్వాతంత్ర్య పోరాటము బలహీనమైనదనీ, కాంగ్రెస్‌శక్తి తగ్గిపోయినదనీ చాలామంది ప్రచారము చేసినారు. వీరందరికీ నెల్లూరు జెయిలునుంచి- విడుదలవుతూనే కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిచ్చిన సమాధానము చాలును. "ఈ మూడు సంవత్సరములలో 60 వేల మందిని పశుబలమువలన బంటిఖానాలలో ఉంచి 'క్షమాపణకోరుము; యుద్ధ ప్రయత్నములలో పాల్గొనుము; ముందుప్రవర్తనకుపూచీఇమ్ము' అని బెదరించి నిర్విణ్ణులుగా చేయుచూ వచ్చిన అమెరీ ఘోషలు బట్టియు, లిన్‌లిత్గోగారి దీర్ఘోపన్యాసముల బట్టియు' వేవెల్‌గారి తుపాకీగుండు మోతలనుబట్టియు కాంగ్రెసు అపజయమును పొందినదనియే పలువురు ఊహించినారు. అంతటితో ఊరుకొనక అపజయము పొందినవారే రాజీకిపోవలెననియు తమచెయ్యి పైగా ఉన్న బ్రిటిషువారు ఎన్నడూ రారనియు కొందరుచెప్పగా వినియున్నాము. చివరకు చరిత్ర పునరావృత్తమైనది. ఎనుక ఇర్విన్ కాలములో ఏ భంగా వదలుట తటస్థించినదో అలాగే 1945జూన్ 15నతిరిగివారిని వదలుటవలన ప్రభుత్వమువారు తమ బెదరింపులన్నింటినీ ఉపసంహరించుకొనుట తటస్థించినది.... కాంగ్రెసు వర్కింగుకమిటీ ఇప్పటి వరకూ అవలంబించిన 'సహనశీలతతో వేచివుండి చూదాము' అనే వైఖరే సబబైనదని అంగీకరించవలసివుంటుంది."

రాజప్రతినిధి వేవెల్ తనప్రసంగములో మరువవలసింది, క్షమింపవలసింది. ఉభయత్రా ఉన్నదన్నారు. కాకినాడ కాంగ్రెస్‌లో మహమ్మదాలీ ఇలాంటి విజ్ఞప్తికే అప్పటి రాజప్రతినిధి కిచ్చిన జవాబునే నేడున్నూ భారతీయులు ఇవ్వగలరు. "మేము క్షమింపగలము; కాని మరువజాలము." కనుకనే పండిట్ నెహ్రూ 1942 ఆగస్టు 9 అనంతరము నేటి వరకున్నూ, దేశస్వాతంత్ర్యము కొరకు తమ ప్రాణాల అర్పించిన వీరులకు తన జోహారు లర్పించినారు. "నాకు వివరములు తెలియవు. కాని అవి ఏమైనప్పటికిని, నాదేశీయులు చేసినది ఒప్పుగాని, తప్పుగాని, తమ దేశస్వాతంత్ర్యం కొరకు తమ ప్రాణాల అర్పించిన వీరులకు, వీరులకు తల ఒగ్గుచున్నాను."

గతమును వదిలి ముందుకు నడవవలసిందని రాష్ట్రపతి అజాద్ హెచ్చరించినారు. విశ్లేషవంతాను విడనాడవద్దని పండిట్ నెహ్రూ హెచ్చరించుచున్నారు. భారతదేశము సంపూర్ణస్వాతంత్ర్యమును పొందుటకూ పోరాటము సాగుచునే యుండునని ఆచార్య కృపలానీ ప్రకటించినారు. భారతస్వాతంత్ర్యంకొరకే తాను జీవించియున్నానని గాంధిజీ చాటుచున్నాడు. కొందరు పదవీ లోలులు, ఈ అవకాశమును జారనిడువక పదవుల స్వీకరించవలసిందని పట్టుబడుతూ ఉన్నారు.

ఎవరు ఏమిచేసినా ఆస్వాతంత్ర్య లక్ష్యమును చేరుటకే ఉపకరించవలెను.

బ్రిటిష్‌సామ్రాజ్యం పోవాలి

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రకటన

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

సాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 19: 'బ్రిటిష్ సామ్రాజ్యం పోవాలి; పోవుచున్నది' అని నేటిరాత్రి జరిగిన పత్రికావ్రతినిధులసభలో శ్రీమతి విజయలక్ష్మిపండిట్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పెను.

ఆమె ఒక ప్రకటనను తయారుచేసెను. సభలో ప్రశ్నింపగా ప్రకటనమును ఆమె వివరించి చెప్పెను. "క్రొత్తగా జారీచేయబడిన బ్రిటిష్ శ్వేతపత్రికయనును బ్రిటిషు ఎన్నికలయనును సన్నిహితసంబంధము కలదు. భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యమొసంగు ఉద్దేశ్యము నిజముగా లేదు. ఒక వర్గము మరియొకవర్గముపై అధికారము వహించు సామ్రాజ్యపద్ధతిని మేము రద్దు చేయగోరుచున్నాము' అని భారతజాతీయ కాంగ్రెస్ నాయకురాలు చెప్పెను.

ప్రశ్నకు సమాధానమొసంగుచు, ప్రస్తుత శ్వేతపత్రము భారతీయుల వాంఛలకు అనుగుణంగా లేదనిన్నీ, 'మేము మందరము ఏకమై ఒక ప్రభుత్వ ఏర్పరచుటకు రాష్ట్రప్రతినిధి ప్రస్తుత అధికారమును నిరర్థకంచేయ వీలుకావచ్చు' ననిన్నీ ఆమె చెప్పెను.

ఫాసిస్టులపై ఇటాలియన్ దేశభక్తులు కసి

13 మందిని తుపాకితో కాల్చిచంపారు

రోమ్, జూన్ 19: కొందరు దేశభక్త సైనికులు నిన్న ఉదయం మొదేనా కారాగృహంలో ప్రవేశించి అక్కడ నిర్బంధంలో ఉండిన ఫాసిస్టులను నాజీల అభిమానస్థులను కొంతమందిని పట్టుకుని 13 మందిని తుపాకులతో కాల్చి చంపేశారు.

పార్మా అనే స్థలంలో ఒక ఆసుపత్రి యందు గాయాల చికిత్సకై చేరియుండిన 20 యేండ్ల ఫాసిస్టు యువకుని బయటికి లాగి తుపాకితో కాల్చి చంపినట్లు కూడా వార్త తెలిసింది. దేశభక్తులు యీ విధంగా ఫాసిస్టులపై కసి తీర్చుకొంటున్నట్లు యింకా అనేకచోట్ల నుండి వార్తలు వస్తున్నవి. (రాయిటరు)

'నా కార్యదర్శి మంచి ధీరుడు'

అమెరికనిగురించి వేవెలు స్తుతి

బర్మింగుహాం, జూన్ 19: 'నాకు తెలిసినంతలో నా ఇండియా కార్యదర్శి పలి ముక్కుకు సూటిగా పోయేవాడూ, మంచి ధీరుడూ ఎవరూలేరు' అని వేవెల్ భారతదేశానికి తిరిగి వచ్చే ముందు అన్నాడు అమెరికాభాష్య ఒకచోట ఉపన్యసిస్తూ చెప్పెను.

అంగ్లో - ఫ్రెంచి సంబంధాలు

స్నేహభావంతో ఉండాలని డిగాల్ అభిప్రాయం

పారిస్, జూన్ 19: లెవాంటు పరిస్థితి గూర్చి యీ వారం ఫ్రెంచి అసెంబ్లీలో చర్చ మళ్లీ సాగినపుడు డిగాల్ నేతాని యిట్లా అభిప్రాయం తెలిపాడు.

అంతర్జాతీయ సామరస్యానికి ముఖ్యమైన బ్రిటను ఫ్రాన్సుదేశాల మైత్రి అన్ని చిక్కు సమస్యలను పరిష్కరింప గల్గునని ఆశిస్తున్నాను.

బ్రిటను ఫ్రాన్సు దేశాల మైత్రికి భంగం కలగకుండా మధ్యప్రాచ్య సమస్యలను పరిష్కరించుకోవాలనే అవసరమనే అభిప్రాయములను విదేశాంగమంత్రి బిడాల్టుగారు యింకా యితర ఉపన్యాసకులు కూడా నెల్లడించారు.

ఫ్రాన్సు రష్యాతో ఒప్పందం చేసుకొన్నరీతిని బ్రిటనుతో కూడా ఒక ఒప్పందానికను కుదుర్చుకొనేందుకు ప్రభుత్వం యత్నించాలని సోషలిస్టులు ప్రతిపాదించిన తీర్మానమును ఫ్రెంచి జాతీయ అసెంబ్లీ ఆమోదించెను. (రాయిటరు)

ఆంధ్రకళామండలి

పైడిమండలి యువజనసంఘము 21 వ తేదీ సాయంకాలం 5 గం. ఎస్సెస్సెల్సీ. ఎం. సి. ఎ. మండిరములో డా॥ గిడుగు సీతాపతిగారు నాటకాలు, సినీమాలగూర్చి ఉపన్యసింతురు.

రేపు శనివారం నాటితో ఫ్రిస్కో సమావేశం సమాప్తి?

ఆఖరు సభలో ఉపన్యసించడానికి ట్రూమన్ ప్రయాణం

రష్యాతెచ్చిన కొత్తసమస్యలు ఆలస్యకారణం కావచ్చు

వాషింగ్టన్, జూన్ 19: సాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం ఆఖరిసభలో ఉపన్యసించేనిమిత్తం అధ్యక్షుడు ట్రూమన్ ఇవ్వాళ విమానంలో బయల్దేరి వెళ్లాడు.

ఇంతకుపూర్వం వచ్చినవార్తలనుబట్టి సమావేశం జూన్ 23న సమాప్తమౌతుందనీ, సమావేశం ముగిసేలోపుగానే ఉపన్యసించడానికి అధ్యక్షుడు ఇష్టపడితేతప్ప అధ్యక్షుని ప్రయాణం వాయిదా పడుతుందనీ తెలిసింది.

శాంతియుతపరిష్కారం విషయమై కమిటీవారు తయారుచేసిన నివేదిక ఏకగ్రీవంగా ఆమోదితమయింది.

ప్రపంచప్రణాళిక శనివారంనాటికి సిద్ధమవదు

శనివారంనాటికి ప్రపంచప్రణాళిక తయారై, దానిపై మిత్రరాజ్యాల సంతకాలు పడతాయని అనుకొన్నారు. ఇప్పుడు చూస్తే అదిఅసంభవంగా అనుపడుతోందని బాగా తెలిసినవారంటున్నారు.

ఇందువల్ల అధ్యక్షుడు ట్రూమన్ వేసుకొన్న కార్యక్రమం అస్తవ్యస్తమైంది. ప్రణాళిక ఆరోజుకు సిద్ధంగా ఉంటుందేమో దానిని వెంటనే వాషింగ్టన్ తీసుకుపోయి, శాంతిసమావేశానికి సంబంధించిన చర్చ సందర్భమై స్టాలిన్, చర్చిల్‌లను కలుసుకోవడానికి బర్లిన్ పోవడానికి ముందే సెనేట్‌చే వాటిని అంగీకరింప చేయాలని ట్రూమన్ అనుకొన్నాడు.

జైట్ హౌస్‌లోనూ, వాషింగ్టన్‌లోనూ కూడా ఇంకా సమావేశం ఈ వారాంతానికి సమాప్తమౌతుందనుకొంటున్నారు.

ప్రధానాంశాలు

ఈ గందరగోళ అంతటికీ కారణం రష్యా మళ్లీ మూడు ప్రధాన అంశాలను పైకితీసి ఏమే. ఒకటి జనరల్ అసెంబ్లీచే చర్చించబడే విషయాలను నిర్వచించడంలో డంబర్టన్ ఓక్స్ ప్రణాళికలోని భాషనే వాడాలన్నారు. 'అంతర్జాతీయ శాంతి భద్రతల సంరక్షణకు సంబంధించిన ఏ సమస్య అయినాసరే' జనరల్ అసెంబ్లీలో చర్చింపబడాలి. అని ఆ ప్రణాళికలో ఉన్నది. దానిని కమిటీవారు 'అంతర్జాతీయ సంబంధాల కింకికి లెక్కకువచ్చే ఏ విషయమైనా సరే' అని మార్చారు. ఈ సందర్భంలో మాస్కో నుంచి రాబోయే మార్గం వస్తుందని ఆశించనూనున్నది.

రెండు, భద్రతకు సంబంధించిన విషయాలను పరిశీలించేందుకు వివిధ ప్రాంతాలలో ఉపసంఘాలను ఏర్పాటుచేసే అధికారం సైనికవర్గ సంఘాలకు ఉండాలా వద్దా అని రష్యన్లు ప్రశ్న.

మూడు. ధర్మకర్తృత్వం విషయంలోనూ, మాండేటరీ పాలితప్రదేశాలలో పాలన విషయంలోనూ మాస్కోనుంచి వివరణకోసం ఎదురుచూడబడుతున్నది.

ఆఖరిది. తర్జుమా సమస్య ప్రణాళికను నుండు ఇంగ్లీషులో వ్రాసి, సాన్‌ఫ్రాన్సిస్కోలు దానిపై సంతకాలుపెట్టి సమావేశానంతరం మిగతా భాషలలోకి తర్జుమా చేయడానికి రష్యన్లు ఒప్పుకోలేదు.

అన్ని భాషలలోనూ ఇప్పుడే తయారవాలంటే శనివారంనాటికి ఒక్కటి కాదని ఒక ఉద్యోగి అన్నాడు. పనులు త్వరగా జరిగేనిమిత్తం బ్రిటిష్‌వారు ఇద్దరు రష్యన్ భాషా వేత్తలను రప్పించారు.

గాంధీజి బొంబాయి ప్రయాణ సన్నాహము

సమాధుల సందర్శనము

ప్రత్యే అధికారుల ఏర్పాట్లు

పూనా, జూన్ 19: ఈనాడు సాయంత్రము ప్రార్థనా సంతరము ఆగాఖాన్ భవనములో మహాదేవ దేశాయి సమాధిని - కస్తూర్బాయి సమాధిని గాంధీజీ దర్శించినారు. గాంధీజి వెంట సర్దార్ వల్లభాయి పటేలు, డాక్టరు సయ్యద్ మహమ్మద్ ఆచార్య కృపలాని వచ్చినారు. ఆ సమాధులమీద పూలదండలు వేసినారు. ప్రార్థనలు చేసినారు.

సాయంకాల దైవప్రార్థనము గాంధీజీ ఉంటూ ఉన్న ప్రకృతి చికిత్సాలయములో జరిగింది. ప్రార్థనకు జనము అపారముగా వచ్చింది. గాంధీమహాత్ముడు అనుచులతో సహా రేపు ఉదయము డక్కన్ క్వీన్ అనే రైలుబండిలో బయలుదేరి బొంబాయి వెళుతారు. వీరి ప్రయాణము కోసము ప్రత్యే అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మూడో తరగతి పెట్టె పెద్దదాన్ని డక్కన్ క్వీన్ అనే రైలుబండికి తగిలిస్తారు.

పార్టీ మీటింగు ఆపుచెయ్యాలి

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రకటన

మద్రాసు, జూన్ 19: శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు జులై 2-వ తేదీన జరగబోయే పార్టీ మీటింగునుగూర్చి ఇట్లా ప్రకటిస్తున్నారు:—

ఈ పార్టీ మీటింగు అనవసరం. కార్యక్రమంలేనిది. మహాత్మా గాంధీ-వేవెల్ సంప్రదింపులూ సంపూర్ణంకానిదే మనం ఆలోచించే కార్యక్రమంలేదు. వారిసంప్రదింపులు ముగిసినతరువాత ఈ మీటింగు జరిగితే చాలా బాగుంటుంది. తొందర పాటువల్ల ప్రయోజనం ఎవ్వరికీ లేదు.

సంప్రదింపులు జయప్రదంగా జరిగి నాయకులు ఎన్నుకోవలసిన ఆగత్యమేవస్తే, ప్రత్యేకంగా సమావేశాన్ని పిలవటానికి కావలసినంత వ్యవధి ఉన్నది. కనుక ఈ పార్టీ మీటింగు ఆపువలసివస్తే మంచిదని నా మనవి.

కాంగ్రెసు శాసనసభ్యుల సభ

ఎం. భక్తవత్సలంగారు జులయి 2-వ తేదీన ఏర్పాటుచేసిన కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశమునకు తీర్మానములు పంపదలచినవారు జూను 27 లోగా పంపవలెను. 155 సభ్యులలో 8 గురు జెయిళ్లలో నున్నారు. వేవెలు సూచనల పర్యాలోచనతరం, పార్టీ నూతన కార్యవర్గం ఎన్నుకోబడును.

డా॥ పట్టాభి బొంబాయి ప్రయాణము

బెజవాడ, జూన్ 19: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులగు డా॥ పట్టాభి సీతారామయ్యగారు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారితో సహా నేటి సాయంకాలము బందరు నుంచి యిచ్చటికి వచ్చి వెంటనే హైదరాబాదు, వాడీ మార్గమున బొంబాయికి బయలుదేరి వెళ్లిరి. గురువారం ఉదయము మద్రాసు మెయిలులో వారు బొంబాయి చేరెదరు. జూన్ 21 నేడీన 'బొంబాయిలో, జరుగు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభకు రావలసినదని ఆహ్వానించుచు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్య కృపాలానీగారి నుండి డా॥ పట్టాభికి తంతివార్త వచ్చినది. అల్లుడు మరణించినప్పటికి వారు ఉత్సాహంగా ఉన్నట్లు కనిపించిరి. మిత్రులతో సంతోషంగా మాటాడుచుండిరి. శ్రీ ఎమ్. భాస్కరరావు, శ్రీ టి. ఎస్. మూర్తి, డా॥ టి. వి. ఎస్. పతిరావుగార్లలు వారిని స్టేషనులో కలిసికొని బొంబాయికి వీడ్కొల్పిరి.

డా॥ పట్టాభిని కలిసికొనుటకు ప్రత్యేకంగా బెజవాడ వచ్చిన శ్రీ చావలి నాగేశ్వరరావుగారు గూడ పట్టాభి గారితో బొంబాయి వెళ్లిరి. బొంబాయిలో పట్టాభి గారు నాగేశ్వరరావుగారి అతిథిగా వుందురు.

రెండు రోజులనుండి బందరులో డా॥ పట్టాభిగారితో కలిసియుండిన శ్రీ కాళేశ్వరరావుగారు 1942 సం॥లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు అరెస్టయిన తరువాత ఆంధ్రదేశములో యేర్పడిన పరిస్థితులను, మహాత్ముని నిర్మాణకార్యక్రమ సందర్భమున ఆంధ్రదేశములో జరుగుచున్న కార్యకలాపములను డా॥ పట్టాభి గారి కెరింగించిరి.

డా॥ పట్టాభి సీతారామయ్య గారు జూన్ 23 తేదీన బొంబాయినుండి బయలుదేరి బందరు వచ్చెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

గోవిందవల్లభపంతు ప్రయాణము

నయనితాల్, జూన్ 19: పండిత గోవిందవల్లభపంతు డాక్టరు కె. యన్. కట్జూగారి ఈనెల 9వ తేదీన ఢిల్లీ వెళ్లిపోయినారు. ఢిల్లీనుంచి 21-వ తేదీ ఉదయము బయలుదేరి వాయువిమానములో ప్రయాణముచేసి బొంబాయి మధ్యాహ్నము చేరుతారు.

గోవిందవల్లభపంతు గవర్నరుద్వారా తమకు వర్తమానము చేసినందుకు రాజప్రతినిధికి అభినందిస్తూ రెండు యిచ్చినారు. విషయము చాలా ప్రాముఖ్యము అయింది కాబట్టి తన సహచరుల సందర్శనే సంప్రదించి తన అభిప్రాయము రాజప్రతినిధికి తరువాత రెండుమూలకముగా తెలియజేస్తామనిన్నీ, అతంతవార్తలో తెలియజేసినారు.

ఆజాద్ బొంబాయి ప్రయాణము

తిరిగి ఎప్పుడువచ్చేదీ తెలియదట

కలకత్తా, జూన్ 19: కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ న్నూ వర్కింగ్ కమిటి సభ్యులు ప్రఫుల్ల చంద్రఘోషున్నూ బొంబాయి మెయిలులో బయలుదేరినారు. వారిని పంపించడానికి శ్రీమతి లావణ్య ప్రభావతి - బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు కిరణశంకరరాయ్ మొదలయిన ప్రముఖులు స్టేషన్ ప్లాట్‌ఫారం మీదికి వచ్చినారు.

ఈ నాటికి సరిగా 1048 రోజుల క్రిందట ఈనాడే మౌలానా ఈ రైలు బండిలోనే యావద్భారత కాంగ్రెసు కమిటి సమావేశానికి (1942 వ సంవత్సరములో) బొంబాయి వెళ్లినాడు.

జరగబోతున్న సమావేశాన్ని గురించి ఏమి చెప్పడానికిన్నీ మౌలానా ఇష్టపడలేదు. "బొంబాయినుంచి వెంటనే తిరిగి కలకత్తా వస్తారా" అని అసోసియేటెడ్ ప్రతినిధి మౌలానాను ప్రశ్నించినాడు. అందుకు మౌలానామందహాసము చేసి ఛలోక్తిగా "నేను కిందటి తఫా బొంబాయి బయలుదేరినప్పుడు వెంటనే తిరిగిరావలెనని అనుకొన్నాను. కాని మూడు సంవత్సరాలవరకున్నూ తిరిగి రావడానికి వీలులేకపోయింది.

"ఈ మారు అట్లా జరగదు" అన్నాడు పత్రికా విలేఖరి.

"ఏమో యెవరు చెప్పగలరు?" అన్నాడు ఆజాద్.

ఆజాద్ ఇంకా ఆయాసముతో ఉన్నందువల్ల వారిపాడుగునా స్టేషనులో ఆయనకు విశ్రాంతి భంగము కలగించకుండా ఉండవలసిందని కోరినాడు. పదకొండు బొంబాయి స్టేషన్‌లో కోలాహలము ఏమీ చేయకుండా చూడవలసిందని బొంబాయి కాంగ్రెసు నాయకులకు తెలియజేసినాడు.

మౌలానా ఆజాద్ వెంట ఆయన కార్యదర్శి అజ్మల్ ఖాన్‌న్నూ ప్రయాణము అయిపోయినాడు.

ప్రొఫెసర్ హుమయూన్ కబీరున్నూ మౌలానాకు కార్యదర్శిగా పనిచేస్తాడు. శోయబ వాయువిమానములో ఈ రోజున బొంబాయి వెళ్లిపోయినాడు.

పట్టణ వార్తలు

రెడ్డిజనసంఘం

పై సంఘంవారిచ్చు పేదవిద్యార్థులకు స్కాలరుషిప్పులకై జులయి 15 లోగా దరఖాస్తులు ఇ. వి. సుందరరెడ్డిగారికి కార్యదర్శి 100, గిడ్డంగివీధి జార్జిటవున్ మదరాసు, సంపుకోవచ్చునని ప్రకటించుచున్నారు.

శ్రీమద్ధూరి అన్నపూర్ణయ్యగారు

ఇంకో 6 నెలలు ఖైదు

వేలూరు, జూను 17: శ్రీ మద్ధూరి అన్నపూర్ణయ్యగారి, శిక్షాకాలం యింకో ఆరునెలలవరకు ప్రభుత్వంవారు పొడిగించిరి. వీరు 1942 సం॥ ఏప్రిలులోనే సుభాసుబోసు శత్రుపక్షం చేరినట్లు తెలియగానే. పార్వర్డుబ్లాకు సభ్యత్వము కార్యవర్గ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చియుండిరి. అది ప్రభుత్వంవారికి అప్పటికి అక్రమసంఘంగా ప్రకటింపబడని ఫార్వర్డుబ్లాకు కార్యాలయానికి పంపబడెను. అయినను, అన్నపూర్ణయ్యగారికి యింకో ఆరునెలలు నిర్బంధం ప్రభుత్వమువారు యిచ్చుట నిర్ణయించిరి. (ఎ. వి.)

రాష్ట్ర స్వాస్థ్యము

జూన్ 2 వ్యవధి వారంలో కలరా, మశూచి, ప్లేగు వ్యాధులవల్ల రాష్ట్రంలో 132 మంది మరణించారు. కలరా విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలలోను, మశూచి గుంటూరు, విశాఖపట్నం, మలబారు జిల్లాలలోను ప్రబలియున్నది.

వ్యాధి	పోయినవారు	వాపులు
కలరా	65	26
మశూచి	492	104
ప్లేగ్	4	2

కీ॥ శే॥ నె. నాగేశ్వరరావు

శ్రీ నెలకుదిటి నాగేశ్వరరావుగారు పైభాయిదు జ్వర పీడితులై జూన్ 17 ఉదయం గుంటూరులో మరణించారు. వీరు 1930 సత్యాగ్రహంలో ప్రవేశించినది మొదలు జేలుసేవలోనే జీవించారు. 1940 లో ఆరు మాసాలు శిక్ష పొందారు. విశాఖ, రాయలసీమ, వంగతోటలకు గవాయం పంపి కృషి చేశారు. వయస్సు 30 సంవత్సరాలు. వీరు జిల్లా కాంగ్రెసు సంఘ సహాయ కార్యదర్శి, తాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు, తాలూకా ప్రజా ఆహారకమిటీ కార్యదర్శి. వారి శవాన్ని స్వగ్రామం కొండపాడులో ఊరేగించారు.

వేవెల్ ప్రతిపాదనలు

అనుకూల ప్రతికూల వ్యాఖ్యలు

సాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 19: 'భారతదేశంలో గొప్ప, బాధకరమైన అభివృద్ధి జరుగనున్నది. భారతదేశం బ్రిటిష్ కామన్వెల్తులోని ఇతర దేశాలతోటాడు అంగీకరిస్తే అంతకుమించిన స్వాతంత్ర్యం అవసరంలేదని ఆదేశస్థులకు తెలుస్తుంది. స్వాతంత్ర్యంకంటే పరస్పరాశ్రయమే బలవత్తర మైనది' అని న్యూజిలాండ్ ప్రధాని పీటర్ ఫ్రేజర్ అన్నాడు.

భారతదేశం కామన్వెల్తులో ఉండగల అవకాశం

బర్మింగ్‌హాం, జూన్ 19: భారతదేశం కామన్వెల్తులో ఉండాలంటే ఆదేశం ఎంత త్వరలో స్వతంత్రమైతే అంత అవకాశం ఉంటుందనీ, ఇండియా కార్యదర్శిగా తాను సెప్టెంబరు ఇదే భావంతో ఉన్నానని అమెరీ అన్నాడు. భారతదేశం ఆనందంగా కామన్వెల్తులోని ఇతర రాజ్యాలతో సమాన భాగస్వామ్యం పొందేందుకు తోడ్పడం బ్రిటిష్ ప్రభుత్వం విధి అని కూడా అతడన్నాడు.

జపాన్ పత్రిక వ్యాఖ్య

లండన్, జూన్ 19: బ్రిటన్ కొత్త ప్రతిపాదన భారతీయుల వాంఛితమూ, వారికి తగినదీ అయిన స్వాతంత్ర్యానికి చెంతో తీసికట్టుగాఉందనీ, పరిమిత స్వపరిపాలనకు కూడా తక్కువగా ఉన్నదనీ, అసలు బ్రిటనే దీనిని 'భారతదేశం అధినివేశ ప్రతిపత్తి పొందడానికి తోడ్పడేందుకు ఉద్దేశించబడిన పదమాత్ర పుమార్పు' అని అన్నదనీ 'నిప్పన్ టైమ్స్' అనే జపాన్ పత్రిక వ్యాఖ్య చేసింది.

మదరాసు భూస్వాములు

మదరాసు భూస్వాముల సంఘాధ్యక్షులగు వెంకటగిరి రాజాగారు, మహాత్మా గాంధిగారికి శాంతివార్తనంపిరి. వేవెలు సూచనలు త్వరలో స్వరాజ్యం సంపాదించుటకు తగు సదుపాయములు కలుగజేయుచున్నవి గావున, గాంధిగారు సూచన లంగీకరించాలని, తమ సంఘం తరఫున కోరిరి.

మొదటి సర్కిలు కాంగ్రెసుసంఘం పూజనీయుడైన గోఖలేహాలులో నిన్న సాయంకాలం మేయరు అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో వేవెలు సూచనలు చర్చింపబడెను. టి. చంగల్వరాయను, శివజ్ఞానగ్రామణి, పి. రామమూర్తిగార్లు, డి. కె. కన్నప్పరుగార్లు ఆ సూచనలను సామదాభేదాలతో అన్నిపక్షాలవారు చర్చించి రాజకీయ ప్రతిష్టంభన తొలగించాలని నాయకులకు సూచించుచు, ఉపన్యసించిరి.

యం.యు.సి. హాకీ ఫైనలు

బొంబాయి లూసిటానియన్ జట్టు విజయం

మదరాసు, జూన్ 20: యం.యు.సి. హాకీ పందెముల కడపటి పోటీలో నిన్న సాయంత్రం బొంబాయి లూసిటానియన్ జట్టువారు అసమాన వైపుణ్యంతో ఆడి నాగపూరు ముస్లిం బింఖాన్ జట్టును 3-1 గోలుతో ఓడించి బహుమతులు పొందినారు పరిశ్రమల డైరెక్టరు అహ్మద్ ఖలీలీ ఐ.సి.ఎస్. గారు గారు విజేతలకు ఓడినవారికి బహుమతులు పంచిపెట్టారు.

బర్మా బియ్యం

మదరాసు, జూన్ 20: బర్మానుండి ఇండియాకు ఎగుమతి యగుటకు సిద్ధంగా కొన్నివందల టన్నుల బియ్యం ఉన్నాయని యిటీవల పత్రికలలో రంగూను వార్త ప్రకటింపబడింది. ఈ విషయమై ప్రభుత్వం వారికి ఎటువంటి వార్తా రాలేదు. ఇప్పటివరకు మదరాసు రాష్ట్రానికే ఎక్కువగా బర్మాబియ్యం దిగుమతి అగుచూ వుండేది. అట్టియెడ మదరాసు ప్రభుత్వం వారికి విషయం యింకా తెలియకపోవుటవల్ల యిది ఎంతవరకు నమ్మదగినదో స్పష్టంగా లేదు.

పైగా బర్మాలో పోలాలు పూనుచేయుటకు మనుష్యులు కావలసియున్నారు, తిరిగి జపాన్ యిచ్చాక్షిలోనుండి కంపెనీలు యుద్ధమునకు పనికి వచ్చినవి. ఇవి కరకటి అడవులన్నిటిని నుండి కొనసివలు, ప్రస్తుతం విశాఖపట్నం దాష్ట్రపతి మండలాల్లో ప్రభుత్వపోషణం పొందుచున్నవారు, తిరిగి బర్మాకుపోవ యిచ్ఛగింపరో తెలియకుండా వున్నది. కొందరికి నల్లగొండ ప్రదేశాలు చాలా అభిప్రాయమున యిష్టపడ్డారు చేయడ బాగుండుని కూడ నిండుకుంటున్నారు.

బర్మాలో ప్రస్తుతం పరిస్థితులన్నీ యిలాగు విలోలంగా తెలియకుండుటే, అటువంటి పరిస్థితి బియ్యం మనకు లభించునని ఆశించుట పొరపాటుగా ఎంచబడుచున్నది.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

పెసల సప్లయి

ఎం అండ్ ఎస్ ఎం రైల్వేకు 1945 జూలై మొదలు సెప్టెంబరుకు మాధుమాసనులు పెసల సప్లయి చేయుటకు నీలు చేసిన కొంపల్లు కోరబడుచున్నవి.

సప్లయి చేయుచుకు పెసలు దిగువ విధముగా వుండవలెను.

(a) ఈ మొదటి తారీఖు, కొత్త పంటపై వుండవలెను. పైజు సమానముగా వుండి నాణ్యములో ఒకేరకమైనదిగా వుండవలెను.

(b) మట్టి, రాళ్లు గలుపలువుం గూడదు.

(c) బాగా యెండబెట్టినవిగా వుండవలెను. మట్టుమొత్తాన్నైనను 8 గంటలు తిరిగి యెండబెట్టకుండా సూర్యకిరణాలలో 1% కంటె తక్కువగూడదు.

(d) పుచ్చినవిగాని, పురుగుపట్టినవిగాని వుండరాదు.

దిగువ తెలిపిన విధముగా ఆయా సివిల్ డిస్ట్రిక్టుల నుండి మాత్రమే ఆయా మొత్తములకు ఆర్డరులు పంపబడును.

సివిల్ డిస్ట్రిక్టు	టన్నులలో సప్లయి.		
	ఆగస్టు	సెప్టెంబరు	అక్టోబరు
కృష్ణా	125	50	50
తంజావూరు	50	50	50

రాయపురం రైల్వేస్టేషను డిపోకు వుచితముగా డెలివరీ చేయునట్లు, అమ్మగోరు పన్న, గోనెల ఖర్చుచేర్చి, నికరము యింపీరియల్ మణుకు 1 కి పై మూడు నెలలకు ఒకేమాదిరిగా వుండునట్లు రేటు తెలియపరచవలెను.

సప్లయి చేయదలచిన పెసలు మచ్చు బెండరు ముగించేలోగా 2 పౌ॥ లకు తక్కువ కాకుండ నంపవలెను. టెండర్లు, 1945 జూన్ 28-వ తేదీ మ॥ 3 గం॥ లకు ముగింపు చేయబడును.

మద్రాసు వర్కుబౌన్ ఎం అండ్ ఎస్ ఎం రైల్వే సేమాస్టర్, అండ్ క్యాషియర్ వద్ద ధరావతు క్రింద రు 250/-లు చెల్లించి వదరు చలానా రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఈ సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

గెలుపొందిన టెండరుదారు లోగడ చెల్లించిన ధరావతు సొమ్ము కాక అదనముగా రు 1000/- నగదు డిపాజిటు, కంట్రాక్టు సక్రమముగా నిర్వహించుటకుగాను చెల్లించవలెను. దీనికి వడ్డీ లేదు.

ఇతరులు గాని పిమాండు డ్రాఫ్టులు గాని అంగీకరింపబడవు.

దీనికి వేరే ప్రత్యేకముగా టెండరు పారము నిర్ణయింపబడలేదు టెండరుదారు తన టెండరును మామూలు జాబులో పంపవచ్చును.

తక్కువ టెండరుగాని మరి యే టెండర్లుగాని అంగీకరింపబడిన బ్యాయత కంపెనీవారికి లేదు. అవసరమైనయెడల కంట్రాక్టులో కొంతభాగము యిచ్చుటకు కంపెనీవారికి అధికారములు కలదు.

Park Town, Madras. 19—6—45. } **Dy. General Manager. (W. P.)**

Tel. Jothi

జ్యోతి టనన్ ప్రెస్ వజ్రములు

REGD:—

ధర వివరములకు:—

K. అళగియమణవాళన్ శెట్టి & కో., పుష్కర్ పువ్వాసారము తిరిప్పునాపల్లి

రాళుచెక్కబడి బంగారునగలు అమ్మబడును.

ఇదిగో! ఇపుడు ఆరంభమవుతుంది

త మా షా!

అవన్నీ, చేతిరుమాల, టవల్సు, కుర్తా, ధోవతి, అన్నిసుడ్డులూ సబ్బునీళ్లలో మునుగుతున్నవి. అవి తెల్లగా పరిశుభ్రంగా తిరిగి బయటికి వచ్చేవిధం చూస్తే, మీకు చాల ఆహ్లాదకరంగా వుంటుంది. శుభ్రమైన ఫెళఫెళలాడు దుస్తులను వేసికొంటే మన కొకవిధమైన దర్జా యేర్పడుతుంది. ఆపద్ధతి బహుసులభంగూడ. ఒక కావేరి బార్ సోప్ కోసం మీసమీపమునగల డీలరు నడగండి.

కావేరి బార్ సోప్‌తో బట్టలకు సబ్బు బాగా రుద్దనక్కరలేదు. బండమీదవేసి బాదనక్కరలేదు. అందువల్ల గుడ్డలు చాల కాలం మని, వాటి అసలు నాణ్యము నిలిచివుంటుంది.

Cauvery BAR SOAP

THE RIGHT SOAP FOR GOOD CLOTHES

మెట్టూర్ కెమికల్సు ప్రొడక్ట్సు:

సోల్ సెల్లింగ్ యేజంట్లు:

అలయిడ్ యిండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్.

120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

మధురలో వివాహము

ధనలక్ష్మి - ఎం. ఎస్. దేవదాస్.

మదరాసు, మధురలోని యుగ్గం కంపెనీ ప్రొప్రైటరు శ్రీ ఎం. కే. సుందరరామయ్యర్ గారి కుమారుడు చి॥ ఎం. ఎస్. దేవదాసును, శ్రీ కే. ఎల్. నాగస్వామి అయ్యర్ గారి కూతురు చి॥ లి॥ పౌ॥ ధనలక్ష్మికిని మధురలో 27-5-45 తేదీ వివాహము జరిగినది. శ్రీ సుందరరామ అయ్యర్ గారు, యీ సందర్భమున అనేక అభినందనసందేశములను, బహుమతులను పంపిన స్నేహితులకు, శ్రేయోభిలాషులకు తన కృతజ్ఞతను వెల్లడించుచు, వారివారికి ప్రత్యేకము వ్యక్తిగతముగా జవాబు నొసగలేనందుకు విచారించుచున్నారు. చి॥ దేవదాస్ స్నేహితులకు 10-6-1945 తేదీ మణి కేఫ్‌లో టీ పార్టీ యొసంగబడెను.

ప్రకటనలు

గుంటూరు జిల్లా చీరాల గ్రామ కాపురస్తులు బూదరాజు నరసింహారావు గారు ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్ మచిలీపట్నము వారిచే నొసంగబడిన పిగాపట్టా నెం. 4196 పోయిన దనియు, డూప్లికేట్ పట్టాను జారీచేయవలసినదిగా కోరియుండిరి. కాబట్టి యీ రోజు లగాయతు నెలదినములలోగా యీ పట్టా విషయమై ఎవరికీ ఏవిధమైన ఆక్షేపణ లున్నయెడల మాకు తెలుపగోరెదము. లేనియెడల వారికి డూప్లికేట్ పట్టా జారీ చేయబడును.

బందరు. 13—6—45. } ఘూర్జటి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి, ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లి॥

నేను సర్వారావుపేట తాలూకా చిరుమామిళ్ల గ్రామమునుండి 11-6-45 తేదీన మా గ్రామమునకు వచ్చుచుండగా నా తాలూకు నడదనమట్టియున్న కాగితములు (1) 5 3 45 వ తేదీన గాదెపెద అర్లారెడ్డిమామ్లు 1 చిన్నపరెడ్డి 2 శౌరెడ్డి అనువారలు రు 2000 లు. రెండువేల రూపాయలకు నాపేర వ్రాయియిచ్చియున్న ప్రాంశిరినోటు (2) నేను నా భార్యపేర వ్రాయించి యిచ్చిన దఖల్‌దస్తావేజు (3) పొగాకుపారం యున్నమూట జారిపోయినది. సదరు ప్రాంశిరి నోటుమీద, ఎట్టిచెల్లుబు. క్రొన్నపరు అర్లర్లు వగయిరాలు ఏమియు దేవు. సదరు నోటు, కాగితములు దొరికినవారు యిచ్చినచో వారికి రు 50 లు బహుమానము యివ్వబడును.

(సం) గాదె శ్రీనివాస్ అర్లారెడ్డి, గుంటూరుజిల్లా, సర్వారావుపేటతాలూకా. తూబాడు, సాతులూరుపోస్టు.

తిక్కన నాటి అంధ్రసంఘం

శ్రీ నండూరి రామకృష్ణమాచార్య

(నిన్నటి సంచిక తరువాయి)

తిక్కన రాముడు కొలువుదీరుటను వర్ణించినాడు. "కొలువున కెనుదెంచి, నృపకోటియు మంత్రి కదంబబంధు దైత్యులు కపులుం గవీంద్రులు నియోగులు వందిజనంబు లిష్టభృత్యులు మొదలైన వారలు నిజోచితభంగి సుఖోపవిష్టులై బలసి సుదంబుసంగలువ" రాముడు కొలువు దీర్చినాడు. ఈ పట్టికలో 'కపులు' మినహాయించిన శ్రీరాముని కొలువుకూటమున ఎవ్వరున్నారో చెప్పలేనుగాని మిగతావారు మనమట్టి ఆస్థానమున గలరని చెప్పవచ్చును. "చామరగ్రాహిణీ కరచారు కటకరశ్మి రాజనీరాజన రంజితుండు" శ్రీ రాముడట. ఏమి? తిక్కన చూచినట్లు చెప్పుచున్నాడు. 'నీరాజనరంజితుడు' మనమట్టిగాదుగదా? "హారజాలసదాభి భూషణంబులు దనరయ్యె తెఱంగుల నాదరించు, ఉత్తమ నాయదంతి సత్తమ రథ రత్నములు సూచి సపరణ లలరించు, యోధవీర ప్రకారోక్తి నియోధన ముద్ధతి కెదలలో నల్లసిల్లు, నిఖిల విద్యాగమ నిపుణ విద్వజ్జన సంభావనమ్ముల సంతసిల్ల" అనుదినంబు నిట్టు లభిమత బహువిధ సుఖచిత్త ప్రవర్తనము లొసర్చు" అని శ్రీరాముని దినచర్య వర్ణించినాడు తిక్కన. ఇది మనమట్టి మహారాజులం గారి దినచర్య గాకపోయిన, ఆనాటి ఆదర్శప్రాయులైన తెల్లురాజుల దినచర్య యని చెప్పవచ్చును. మూలములో లేని ఈ వర్ణనను, తిక్కన పనిలేక శ్రీరామునికి కల్పించి యుండెను.

అంతఃపుర వినోదము

రావణుడు "మజ్జనము, గుడుపునైన పిదప దాగలో పనికొలువుర నింపుగ సుఖసత్కథల ద్రొద్దు పుచ్చ సరసుడై" ఆనాటిరాజులు మజ్జనము భోజనమునైన పిదప అంతరంగిక మిత్రులతో గలిసి సత్కథా కాలక్షేపములతో 'లోపలి కొలువుండువారు. రాముడు సీతతో "వేడుక నెత్తమాడుచు బ్రణీతమై గరువంపు బన్నిదం బాడుచు" కాలము పుచ్చినాడు. మూలములో రాముడు సీతచే ఇంద్రుడు శచీదేవిచేతవలె మద్యము త్రావించినాడు. తిక్కన సీతారాములు మద్యసేవ మాని 'గరువంపు జూదమాడిరి' అనలు సీతారాములు రెంటిలో ఏమి జేరో గాని తిక్కన కాలము నాటి రాజులు, రాణులు మాత్రము అంతఃపుర లోలో 'గరువంపు' జూదమాడుచుండెడి వారనుట నిశ్చయము. పుష్పాపచయము నాటి వినోదములలో నొకటి. మూలములో లేదు. తిక్కన పుష్పాపచయము ను విస్తరముగ వర్ణించినాడు. తిక్కన కాలము నాడు తర్వాత విజ్ఞానగరములోను పువ్వులాని కలు శృంగారనిగులు.

కర్పూరధూపాది గంధసంవాసితా
భ్యంతర రమణీయ హర్మ్యములను
వర్ణనిత్రిత పలవర్ణ నిర్మిత తిర
స్కరిణీ మనోహరా గారములును
గోకిల కలహంసకుల మృగుమంజులా
రవరమ్యనవలతా భవనములను
కృతకమయవారలాతి నిజాంగనిచిత్త
రంజితలీలాద్రి కుంజములను
బహువిధాభిరామ విహరణస్థలులుల
దత్తదంతరం గవృత్తతోడ
మనజవిభుడు క్రియను సుదినుదమెల
రార లోలుడై మనోజకేళిసాలయ.

కర్పూరధూపాలు, రమ్యహర్మ్యములు లతాభవనములు ఆనాటి తెలుగురాజుల శృంగారవీగులు ..... తిక్కన మాటలకు వ్యాఖ్యానముచేయుట భావుకుని పరాకాష్ఠను భంగముచేయుట ..... తిక్కన మాటలలో తొంగిచూచుచున్న చారిత్రిక సత్యము, యెన్ని వందల శాసనములు త్రవ్వితీసి చదివినను మనకు లభింపదు.

నాగరకత విద్యలు

కీలెడపిన జంత్రము క్రియ సీతనేల కొడగినది. జంత్రనిర్మాణము - పోతపనులు - గంధరువు పనులలో తెలుసువారు శిల్పులు. ఇత్యాదులుగాక కుశలవులు నేర్చిన విద్యలు 'భరతవాత్స్యాయన ప్రభృతినాగరిక శాస్త్రంబులు, హయగజస్యందనాద్యారోహణ క్రియలు, కోదండ కరవాలాది ఆయుధక్రమము, వేణువీణా ప్రౌఢ వివిధకళా భ్యాసములు అనాటి తెలుసువారు అభ్యసించిన నాగరక విద్యలు. పురుషార్థముల పరమార్థము గ్రహించి అవధరించినవారు తిక్కననాటి తెలుసువారు.

ఇటలీలో కొత్త ప్రభుత్వం

రోమ్, జూన్ 20: ఇటలీలో మంత్రివర్గం స్థాపించే విషయమై కొన్నాళ్లనుండి యుండిన అసంతృప్తి పరిస్థితి యిపుడు తీరిపోయిందని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆక్షన్ పార్టీ నాయకుడు సినార్ ఫెర్రూసియో పార్టీ 6 పార్టీల సహకారంతో సినార్ బొనోమీ మంత్రివర్గం స్థానంలో కొత్త మంత్రివర్గం స్థాపించాడు. క్రొత్త ప్రభుత్వంలో ఎక్రీ ప్రధానిగా నున్నాడు. (రాయిటరు.)

"వాస్తవ ప్రాతినిధ్యం లభ్యమైవుంటే, ఫ్రిస్కోలో భారతవాణి వినిపించేదే"

విదేశశాఖపై భారతీయుని ఆధ్వర్యం ఏనాడో ఏర్పడవలసిందని విజయలక్ష్మి ప్రసంగం

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 19: "నిజమైన జాతీయ ప్రభుత్వం ఏర్పడగానే భారతదేశం సమీప, మధ్య, దూరప్రాచ్య రాష్ట్రాలతో రాజకీయ సంబంధాలను ఏర్పాటు చేసుకుంటుంది." అని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇక్కడ ఈ రోజు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేసింది. ఈమె ఉపన్యాసంలోని మిగతా ప్రధానాంశాలు ఇవి:

"భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి బ్రిటిషువారు చేసిన ఈ కొత్త ప్రతిపాదనలలో ముఖ్యంగా గమనించవలసిన విషయం బహుశా, విదేశాంగ వ్యవహారాలను భారతీయుని అధ్వర్యం కిందికి నార్పడము అయివుంటుంది. ఈ సంస్కరణ బహుకాలం క్రితమే జరగవలసినది, కాని ఘోరమైన ఆలస్యం జరిగింది. ఈ కారణంగా అటు భారతదేశం, ఇటు సకల ప్రపంచమూ ఎంతో బాధపడవలసి వచ్చింది. విదేశ వ్యవహారాలు పాశ్చాత్యుని ఆధ్వర్యం కింద వుండడం చేత, భారతదేశం విధిలేక మిగతా ప్రపంచంలోను సంబంధ రహితమై ఏకాకిగా వుండవలసి వచ్చింది. ప్రపంచ ప్రతినిధుల సమావేశంలో భారతదేశానికి అక్రమ ప్రాతినిధ్యం ఏర్పడింది. ఉదాహరణకు ఫ్రిస్కో సభ లేదనుకోండి. ఈ ప్రపంచ మహాసభలో భారతదేశానికి వాస్తవమైన ప్రాతినిధ్యమే లభ్యమై వున్నట్లయితే, స్వాతంత్ర్యం, ధర్మకర్తృత్వం, చిన్న రాజ్యాల హక్కులు మొదలైన అంశాలపై నిజమైన భారతవాణి మిగత సభ్యులకు వినిపించేదే, సంఖ్యాబలం రీత్యా భారతదేశానిది ప్రపంచ రాజ్యాలలో రెండవ స్థానం. ఇట్టి భారతదేశానికి నిజమైన ప్రాతినిధ్యం ఇచ్చినట్లయితే ఇంతకంటే ప్రయోజనమైన పాత్రను నిర్వహించివుండేదే. ఇంత హీనమైన ధోరణిలో, ఇంత అసమర్థపు పద్ధతిలో భారతదేశం తన పాత్రను నిర్వహించేశాడు.

జపానుపై జరుగనున్న యుద్ధ విజృంభణలో విరివిగా సహకారం చేయాలనే షరతుపై బ్రిటిషువారు ఇప్పుడు ఈ ప్రతిపాదనలను చేశారు. జపాను ఆక్రమిత భూభాగం పునరాక్రమణకై భారతదేశం తన సేనలను విశేషంగా పంపడం అవసరమన్నదే ఇందులోని సూచన. సూచన బాగానేవుంది—జపానువారిని తరిమివేసిన తర్వాత, ఆ భూభాగాల్లో భవిష్యత్తు ఏమి అన్నదే మా ప్రశ్న. ఈ సమస్యావిషయంలో బ్రిటిష్, ఇండియా, ఫ్రెంచివారి ఉద్దేశమేమిటో స్పష్టపడడం లేదు. ఇక్కడ తయారవుతున్న ప్రపంచ శాంతి ప్రణాళికను చాలావరకు మార్పు చేసి మెయస పెట్టినట్లే కనిపిస్తుంది. కాని, దానిలో ప్రాముఖ్యమైనలోటు, పరాధీనులైన వలసరాజ్య ప్రజలస్వాతంత్ర్యప్రసక్తి లేకపోవడమే! ఫిలిప్పీన్ ప్రజలనాయకుడు బ్రిగడీర్ జనరల్ కాంగ్వాన్ రోములో పరాధీన, ప్రజల స్వాతంత్ర్యసూత్రాన్నిగురించి బహు సామర్థ్యంతో వాదించాడు. ఆసియా ఖండంలోని దాస్య ప్రజానీక మంతటి తరఫునా రోములో ప్రసంగించాడు. స్వాతంత్ర్య సమస్య విషయమై బలవంతాన ఏదో ఒక రాజీ కుదిరి నప్పటికీ అది చిత్తశుద్ధితో జరిగినది కాదేరు. అందువల్ల ప్రపంచ శాంతికి గాని, వివిధ రాజ్య సహకారానికి గాని రోహదం చేయదేమో నన్నే నా భయం. ఫ్రిస్కో సమావేశంలో బ్రిటిషు ప్రతినిధి చేసిన ప్రకటన సంప్రదాయ సిద్ధంగా వస్తున్న లోరీ వైఖరితోనే వున్నది."

మాస్కోలో పోలీసు ఖైదీల విచారణ

మాస్కో, జూన్ 19: లండనులో ఉంటున్న పోలెండు ప్రభుత్వవర్గంలో ఉపప్రధానిగా నుండిన జాన్‌జానోస్కీ గారుకూడా న్యాయవిచారణ జరుగుచున్న 16 మంది పోలీషు ఖైదీలలో ఒకరు. వీరి విచారణ నేడు మాస్కోలో జరుగుచున్నది. నేడు విచారణ లండన్‌లోగాని జాన్‌జానోస్కీగారు యీ కేసు విచారణ సందర్భంలో యిలా చెప్పారు.

"నాకు లండనులోని పోలెండు అధికార వర్గము యీ క్రింది రీతిగా ఉత్తరవు నిచ్చెను. పోలెండులో ప్రభుత్వానికారము చేతికి కుంచు కొనవలెను. అది న్యాయం కాకపోతే, పోలెండు యొక్క స్వాతంత్ర్యము కొరకై పోరాడవలెను.

రష్యను సైన్యమునకు విముఖంగా పోలెండులో జరిగిన కృతపోరాటాన్నియు లండనులోనున్న పోలెండు ప్రభుత్వపు జ్ఞానసారమే జరిగెనని మొదటిసాక్షియను స్టానిస్లా బిలిన్‌స్కీగారు తమ సాక్ష్యంలో చెప్పారు. పోలెండుపై అక్రమంగా దండెత్తి వచ్చినసేనలే రష్యను సేనలని పోలెండు స్వాతంత్ర్యపక్షము భావించిందని చెప్పెను. కాని రష్యను సేనలు మిత్రపక్ష సేనలుగానే భావింపబడెను. అందువల్ల పోలెండు ప్రజలను రష్యనులకు ప్రతికూలంగా ప్రబోధించుటకై కరపత్రముల ద్వారా ప్రచారంమాత్రము చేయబడెను.

నేడు విచారణసమయంలో చాలామంది పోలీషు ఆఫీసర్ల విచారణ దాటుటకు వచ్చారు. పోలీషు కుట్రదారులు రష్యాకు పోయే రైలుమార్గమును కూడా ధ్వంసంచారు రష్యను లారీడ్రైవరుపై తుపాకులు కాల్చి చంపివేశారు. అంగులోని మరఫిరంగులను తెచ్చి రష్యను కార్మికులపై కాల్చి చంపివేశారు.

కెనడా ఎన్నికలు

ప్రధాని ఓడిపోయాడు

లండన్, జూన్ 19: కెనడా ప్రధాని మెకంజీ కింగ్ ప్రిన్సు ఆల్బర్టు నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలలో ఓడిపోయాడని కెనడా బ్రాడ్‌కాస్టింగు కార్పొరేషను వెల్లడించింది. (రాయిటరు.)

మాజీ రుమేనియారాజు

పారిస్, జూన్ 19: మాజీరుమేనియారాజు క్యారల్ ప్రస్తుతం లిస్బనులో నున్నాడనిధ్రువ్యాలో నివసించేందుకు అనుమతిపొంద న్యాయాయని తెలుసుకోబానికి యత్నిస్తున్నాడనీ ఒక అధికారప్రకటన తెలుపుచున్నది. ఈసమాచారం తమకేమీ తెలియదని అధికారవర్గాలవారు అంటున్నారు.

మాజీ రుమేనియారాజు లిస్బన్‌లో నుండే సంగతి నిజమైనదనీ అతడు రిమోట్ జెనిరాలో యిపుడు నున్నాడనీ కొలది రోజులలో యూరోపుకు బయల్దేరనున్నాడనీ మరోవార్త తెలుపుచున్నది. (అ. ప్రె.)

అనంతపురం

జిల్లాకాంగ్రెస్ ఎసెంబ్లీవారు ఈ 17 న కే. ఎస్. రాఘవాచార్యులుగారి అధ్యక్షతన సభ జరిపారు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 20:

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు పోస్టా గిర్జంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలివరీ ఆఫీసువెల 58-0-0 59 8 0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి రెక్కురకం స్టాండర్డు ఎక్సుటెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు. 140 0 0 ఇంకా యనూనె 38 పౌనుగం రద్దా 1-కి 19-4-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0; తెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0; ఆముదము (బిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంది 190-0-0. రత్కెర: కాన్పూరు 52-6 0 53-1-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పరదరు 1-కి (పెల్లరదర) 53-8-0 పెట్టా బంగారు తులం 79 4-0. సీసువెండి తులము 100-కి (రెడి) 138 0-0 తులం వెండి 1-కి 1-7-0.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంతోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 17-14-0. 60 నెం. భారతి మెడటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. ఎస్పిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ 38-8-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, జూన్ 19:

వెండి వ్యాపారం మందంగా నుండుటా అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25½	25½
వాయిదా	25½	25½

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి

హాజరు	పౌ. 8-12 3	పౌ 8-12 3

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూన్ 19.

వేరుసెనగలు కొరోమాండల్ పప్పు — ఇండియా. తూర్పుకోస్తా నడకు టన్ను 1 కి నామమాత్రం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ. 30-15-0	పౌ. 30-15-0

దీటో పశ్చిమకోస్తా నడకు టన్ను 1 కి నామమాత్రం

	పౌ. 30-15-0	పౌ30-15-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూన్ 19

న్యూయార్కు దూది: జూలై 22.94/ 22.94 అక్టోబరు 22.77 /22.78 డిసెంబరు 22.72 / 22.72 జనవరి 22 69 / 22.69 మార్చి 22.65 / 22 65 మే 22.61 / 22 61 జూలై 22.44 / 22.44 అక్టోబరు 21.76 / 21.76 డిసెంబరు 21 76 / 21.76.

మిడ్లింగ్ నూలు	23.39
అక్టోబరు (గరిష్ఠం)	22.83
(కనిష్ఠధర)	22 76

అట్లాంటిక్ వాయిదా ధరలు

నేటిస్థిరధర	22 87
[illegible]	21 71
[illegible]	22.77
[illegible]	22 84

బళ్లారి జిల్లా అతిలెటిక్ అసోసియేషన్.

కుస్తీ పందెములు

బళ్లారిలో 1945-వ సం॥ జూలైనెల 9-వ తేదిమంగళ కుస్తీపందెములు జరుగును. ప్రవేశములు 2—7—1945 తేదితో ముగింపబడును. కోరినవారికి వివరములు పంపబడును.

బళ్లారి 17-6-45 } టి. ఏ. నరసారెడ్డి, టూర్నమెంటు సెక్రటరి.

రెడ్డిజనసంఘం, మదరాసు

రెడ్డిసలములోని అర్హత గల బీద విద్యార్థులకు స్కాలరు షిప్పులు యివ్వబడును. కావున దరఖాస్తులు 15—7—45 లోగా పంపుకొనవలెను. వివరములకు, దరఖాస్తు ఫారములకు తిరువ అడ్రెసుకు వ్రాయుము:

శ్రీ ఇ. వి. సుందరరెడ్డి, సెక్రటరి, నెం. 100, గిడ్డంగివీధి, జి. టి. మద్రాసు.

ఉంటుంటంతా హాయిగావుం డవచ్చు

శ్రీత: "నిన్నటిరోజు వాటిల్తో, నడుపాయాల్తో బాగానే వంగోడ పెడితే, గంటకు నీ నిలువను గ్రహిస్తాను. మూల పనులకు వెళ్తుతా,—'టీ' వుందనుకో,—పగలంతా పనికి, అలసి యింటికి వచ్చినప్పుడు ఒకప్పు మంచి 'టీ' అందిస్తే, అది మన్నిన్ని అప్పుడాలు చేస్తుంది."

లక్ష్మి: "నాకు ధరలన్నీ నలో మంచి 'టీ' కా బాగుంటే తొరకటే."

శ్రీత: "ఆ, అక్కడ కెళుతుంది చూడు! 'లిప్టన్స్ హెచ్ మూ బ్లెండ్' వాడేదూడు, నీకన్నవి కెలా నమదులేయి అదుపక పాకాలేయస్తుంది. దంగోడమా కలుగుతుంది."

లక్ష్మి: "ఆ అక్కడ కెళుతుంది చూడు! 'లిప్టన్స్ హెచ్ మూ బ్లెండ్' వాడేదూడు, నీకన్నవి కెలా నమదులేయి అదుపక పాకాలేయస్తుంది. దంగోడమా కలుగుతుంది."

లక్ష్మి: "ఇంటికెళ్లగానే అంతకన్నా మంచి 'టీ' అదుపక్కుపెట్టుకు మగవాళ్లు,—కప్పు 'టీ' నీళ్ళకు గడుపుతాడు అలసిపోయి వెంటనే పెళ్లాడు!"

లక్ష్మి: "మగవాళ్లు పెట్టుకుంటే దుడుకు నాకొంతో ఆనందం; అదుపక్కుపోవాలి అంటే చేత్రకా మంచి టీ కప్పు కం తెమ్మన్నారా!"



లిప్టన్స్ శ్రేష్ఠమైన హిమాలయన్ బ్లెండ్ డార్జిలింగ్ టీ

వైద్య పట్టభద్రులు

(మెడికల్ గ్రాడ్యుయేట్స్)

యుద్ధము సాగుచున్నది...

యుద్ధము సాగునప్పుడు అనేక మందికి గాయములు తగులుట తప్పదు. వారు తిరిగి ఆరోగ్యము పొందవలెను సైనిక వైద్యులు అనేక వందల మంది తమ ఉద్యోగములందు కొత్త ప్రయోజనమున్నదని తెలుసుకొనుచున్నారు. సైనికులకు సేవ చేయుచు వారు మంచి శిక్షణ, అనుభవము పొందుచున్నారు. ఇది సాధారణ వైద్య వృత్తియందు లభించదు. వైద్యమునందు పట్టభద్రులయినవారు ఇండియన్ మెడికల్ కోర్‌లో పని చేయుటకు ఇంకా అవసరముగా కావలసియున్నారు. మీరు వెంటనే దరఖాస్తు చెయ్యవలెను.

యోగ్యతలు: బ్రిటనులో ఆమోదించబడినట్టిదిగాని. ఇండియా మెడికల్ కౌన్సిలువారు ఆమోదించినట్టిదిగాని ఒక డిగ్రీ యుండవలెను. ఇవికూడ ఆమోదించబడినవి— డి. ఎమ్. అండ్ ఎస్. (మెడ్రాస్); ఎల్. ఎమ్, అండ్ ఎస్. (బంబాయి); ఎమ్. బి. బి. ఎస్. (యు. పి./పంజాబ్); ఎం బి. బి. ఎస్. (మైసూరు అండ్ ఓస్మానియా). లేదా. ఆమోదించబడిన విదేశముల డిగ్రీలు. దరఖాస్తుదారులు మిలిటరీ విధిని నెరవేర్చుటకు తగియుండి. సాధారణముగా 45 సంవత్సరముల లోపున వయస్సు కలిగి యుండవలెను. ఎన్నబడినవారు ఐ. ఎమ్. ఎస్ గా నియమింపబడుదురు. వెంటనే ఇండియన్ ఆర్మీ మెడికల్ కోర్‌కు పంపబడుదురు. వారికి ఐ. ఎమ్. ఎస్. ఉద్యోగులకు యుండు హక్కులన్నియు యుండును.

జీతము: లెఫ్టినెంటుకు నెలకు రు. 450 లు మొదలు లెఫ్టనెంట్ కర్నల్‌కు నెలకు రు. 1350 ల వరకు జీతము లున్నవి. ఆమోదించబడిన స్పెషలిస్టులుగా నియమించబడువారు జీతముతోకూడ నెలకు రు. 100 లు ఎక్కువ యివ్వబడి యాక్టింగు మేజరుగా నియమించబడుదురు. గ్రేడెడ్ స్పెషలిస్టులకు యాక్టింగు రేంకు లేక రు. 100 లు అదనముగా యివ్వబడును. ఫార్టీ, లేక కమాండింగ్ జీతము స్పెసియల్ ఉద్యోగములకు నెలకు రు. 30 లు మొదలు రు. 240 వరకు గలదు.

బాడుగ అలవెన్సు రు 135 లు అద్దెవున్సు జీతము రు 300 లు వరకు మొదట ఉద్యోగములో చేరునప్పుడు యివ్వబడును.

ప్రస్తుత నిబంధనల ప్రకారము

అలవెన్సులు

విదేశములకు వెళ్లటానికి అదనముగా నెలకు రు. 150 లు మొదలు రు. 400 లు వరకు. ట్రావెలింగు అలవెన్సులు. నెలవు సౌకర్యములు భారత సైనికోద్యోగులకు యివ్వబడినట్టే యివ్వబడును. మొదటి ఎంపత్సరంలో చేసిన పనికి గ్రాట్యుయిటీ రు. 2000 లు లేదా రు. 1000 లు (వైద్యులు తమ పట్టాలను 1940 కు పూర్వము పొందిరో, ఆ తరువాత పొందిరో దానినిబట్టి ఇది యుండును.) అటు తరువాత పూర్తిగా ఉద్యోగము చేసిన ప్రతి ఒక సంవత్సరమునకు ఒక నెల జీతము గ్రాట్యుయిటీగా యివ్వబడును. అవయవ నష్టము, కుటుంబము, వికలుడు పెన్షను లున్నూ, పిల్లల చదువుల అలవెన్సులు. ఇండియన్ మెడికల్ సర్వీసులో తెల్పబడినట్టు యివ్వబడును.

సైనిక యుద్యోగపు లాభములు.

సైన్యములో అతి ఆధునిక వైద్య పరికరములలో ఇండియన్ మెడికల్ కోర్‌లో పనిచేయువారు మంచి అనుభవము సంపాదించెదరనీ, యుద్ధానంతరపు వైద్యవృత్తిలో ఇది వారికి చాలా ఉపయోగమనీ అందరు అంగీకరించిన విషయము.

రాష్ట్రీయ వైద్యశాఖవారియొద్దనుండి (సర్జెన్ జనరల్, లేక ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ హాస్పిటల్స్) గాని, ఆఫీసర్స్ కమాండింగ్, ఇండియన్ మిలిటరీ హాస్పిటల్స్ వద్దనుండిగాని, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, జి. హెచ్. క్యు., న్యూ ఢిల్లీ వద్దనుండిగాని, డైరెక్టర్ జనరల్, ఇండియన్ మెడికల్ సర్వీస్, న్యూ ఢిల్లీ వద్దనుండిగాని వివరములు పొందవచ్చును.

Indian Army Medical Corps

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G.T. Madras.

కావలెను

ఈయోనాఫికల్ హైస్కూలు,
మదనపల్లి.

ఫిజిక్సు మెయిన్‌తో కెమిస్ట్రీ బి.ఏ

లేదా బి.ఎస్‌సి. తెలుగు తెలిసిన ఒకరు వెంటనే కావలెను. జీతము స్కేలు రు 65-5/2-100. కెమిస్ట్రీ మెయిన్‌తో, ఫిజిక్సు బి.ఏ.బి.యిడి. తెలుగు తెలిసినవారు ఒకరు కావలెను. జీతము స్కేలు రు 65-5/2-100. ఇంటర్ ట్రెయినింగు సర్టిఫికెట్లుగల యిద్దరు తెలుగు విద్యాధులు కావలెను. జీతము స్కేలు 30-2/2-40. దరఖాస్తులు హెడ్ మాస్టరు పేర పంపుకొనుడు.

రాజవైద్య, బి. యస్. రావుగారి
(గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసీ, బరంపురం)

"వ్యాధి నిర్మూలమైనది"

నేను పది సంవత్సరములనుండి మహాకుష్ఠ వ్యాధివలన మిక్కిలి బాధ పొందుచుంటిని. అనేకమైన దివ్యౌషధములు సేవించితిని. దైవపూజలు చేస్తిని. ఉపవాసము లాచరించితిని. గాని నా వ్యాధి పోలేదు. ద్రవరూపాలేహ్యము, అర్కు, చూర్ణము, తైలము, ఇంజక్షన్ లుపయోగించితిని. వ్యాధి నిర్మూలమైనది. కటకములో డాక్టరు బాబి రాజు పంపులు M. B. B. S. మరిద్దరు డాక్టర్లు కూడా కలిసి పరీక్షచేసి, వ్యాధి పూర్తిగ పోయినదని నిర్ధారణ చేసినారు. గనుక నేను యింకను యౌషధములు సేవించవలెనా? దయచేసి తెలుపగోరుచున్నాను.

(సం) శ్రీ దివ్యసింహ మిశ్రో,
(4) శిశుపాల్.

INDIAN POSTS AND TELEGRAPHS DEPARTMENT.

Recruitment of Telegraphists.

Applications are invited from members of the minority communities (viz. Anglo-Indians including Domiciled Europeans, Muslims, Indian Christians, Sikhs and Parsis) and scheduled castes, for temporary posts of Circle Service Telegraphists in the Indian Posts and Telegraphs Department in the scale of Rs 45-45-3-60-4-120. Selected candidates will be given an initial pay of Rs. 55/- p. m. the difference being absorbed in future increments. Dearness allowance will be paid in accordance with the rules in force

2. Candidates (a) must have passed the Matriculation or an equivalent examination of a recognised University in India (a pass in the English Middle School Examination will also be accepted), (b) must not be below 17 or above 23 years of age on the 1st July 1945 and (c) must be domiciled in the Madras Circle. In regard to candidates belonging to the Scheduled castes, the upper age limit is 26 years. The domicile condition does not apply to Anglo-Indians.

3. Selected candidates will be given training for about 7 months during which period they will be granted an allowance of Rs. 40/- p. m. All the appointments are temporary and do not confer upon the candidates any claim for permanent employment in the Department. The orders of the Government regarding reservation of posts for Minority communities and Scheduled castes will be observed.

4. Application should be in the applicant's handwriting and should be accompanied by attested copies of (a) certificate of highest academical examination passed. An applicant who has passed only S. S. L. C. Examination should send a certificate from the Head of the institution in which he studied stating whether he has been declared eligible for College course of study. (b) the examination or University certificate or an extract from the School or College register showing the exact date of birth according to christian era, and (c) certificates of character and conduct from two respectable persons, not relatives, who are well acquainted with the applicant in his private life Copies of certificates should be attested by a Gazetted Officer or Magistrate. Originals if sent will not be returned.

5. Applications should reach the office of the undersigned on or before the 30—6—45. Applications received after this date will not be considered.

6. Applications should be addressed to H. A. Hamid Khan, Esquire. M. B. E, Deputy Post master - General (Staff), Mount Road, Madras.

POSTMASTER-GENERAL,
Mount Road, MADRAS.

రాష్ట్ర వార్తలు

మదనపల్లి

గవర్నమెంటు స్త్రీలట్రైనింగుస్కూలు స్త్రీల హైస్కూలుగా మార్చినారు. ఈ యేడు 4 వ ఫారం మాత్రం ఉంటుంది. హైస్కూలులోబాటు హైయర్ గ్రేడ్ ట్రైనింగుకూడా ఉంటుంది.

కళాసాగరికల్ హైస్కూల్ హెడ్మాస్టర్ యస్. రామచంద్రరావుగారి మృతికి సానుభూతి పూర్వకంగా విద్యార్థులు ఈసాధ్యాయులు 13 న సభచేశారు.

మే 25 నుంచి ప్లేగువోకుండా పోయిందని అధికారవర్గాల తెలుస్తున్నది. ఊరు విడిచిపోయిన జనం స్వగృహాలకు వస్తున్నారు.

ఖరాదు ధరలకు మించి డిసెంబర్నుంచి అమ్మినందుకు జి. నరసింహంగారికిని, టార్చిలైట్ బాటరీలు అమ్మినందుకు మాకం రామయ్యశెట్టిగారికిని రెండు 500/-లు జరిమానా విధించబడినవి.

తిరుపతి

దేవస్థానపు కపిలేశ్వరస్వామి దేవాలయంలో జూన్ 14 రాత్రి దేవుని వేలు యాగము, కొంత ఇత్తడిసామగ్రి చోరీ అయినది.

ప్రత్యేకంగా స్త్రీలకు హైస్కూల్ ఏర్పరచే నిమిత్తం పురపాలకసంఘంవారు బజారువీధిలోని పాఠశాల కట్టడమును ప్రభుత్వంవారి పరం చేసినారు. త్వరలోనే పాఠశాల మొదలగును.

ఇంటి పెరటిలోని నెట్టువిరిగినపుడి ఎస్పీరు శ్రీనివాసరావుగారు 10 న మరణించారు. వయస్సు 60 సంవత్సరాలు.

జూన్ 15 న దేవస్థాన మరకతలహ సంఘం టి. కె. సుబ్బస్వామి అయ్యంగారి అధ్యక్షతన జరిగింది.

దేవస్థానకమిటీకి టి.సి. శ్రీనివాసయ్యంగారిస్థానే మద్రాస్ పచ్చయప్ప కాలేజి మాజీ ప్రిన్సిపల్ పి. యస్. శ్రీనివాసాచారిగారు నియమించబడినారు.

16 న సమావేశమైన దేవస్థాన కమిటీకి కోరంలేక 28 కి వాయిదాపడినది.

పత్తికొండ

హైస్కూల్ విద్యార్థులు కొరబాల రత్నయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతన సభచేశారు. యస్. లక్ష్మీరెడ్డిగారు అధ్యక్షుడగను, కె. సుబ్బరామయ్య శ్రేష్ఠిగారు కార్యదర్శిగను, జె. గోపాల్, డి. ఎస్. చౌదరి, బి. వి, నారాయణ, ఎ. సుబ్రహ్మణ్యం, పి. అయ్యపురెడ్డిగార్లు సభ్యులగను విద్యార్థి కాంగ్రెసు ఏర్పాటుచేశారు.

ధర్మవరము

సామాన్య వస్త్రములుకూడ కొరకుట కష్టమైనది.

సరస్వతీ గ్రంథాలయమునకు మద్రాస్ కాలేజురా లైబ్రరీనుంచి పుస్తకములు తెప్పించు ఏర్పాటైనది. ఈజిల్లాలో ఇంతవరకి సౌకర్యము కలుగలేదు.

ఆదవాని

బళ్లారిజిల్లా గ్రామోద్యోగుల సంఘ అవసరసమావేశము 8 న పి. యల్. హనుమంతరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. 80 మంది గ్రామోద్యోగులు హాజరైరి. కార్యదర్శి సంజీవరావుగారు గ్రామోద్యోగుల గ్రామాభివృద్ధికి తోడ్పడవలె నన్నారు. కరవుభత్యాలు గ్రామోద్యోగులకు రూ. 16/- ఇవ్వనోరుకూ సభవారు తీర్మానించారు.

కోటికొండ ఆంజనేయులు గారు సుశ్రీ లక్ష్మీదేవియు వివాహమాడిరి.

జాతీయ సాహిత్య పరిషత్తువారు 15 సాయంత్రం మ్యునిసిపల్ హైస్కూలులో యల్. శంకర నారాయణ రావుగారి అధ్యక్షతన సభ చేశారు. తల్లి వయల శివశంకర శాస్త్రిగారు "నే నెరిగిన కవులు-కవియితలు" అనే విషయమై ఉపన్యసించారు.

బాపట్ల

భారత జాతీయకళామండలివారు చివుకుల వేంకటేశ్వర్లుగారి అధ్యక్షతన సభ చేశారు. మిక్కిలినేని గురవంతరావుగారు మహిళాకాంగ్రెసు ఆర్గనైజరు రాజ్యలక్ష్మమ్మగారును ఉపన్యసించారు. సేవాగ్రామంలో తరిఫీదై వచ్చిన రామలింగం గారును, రాష్ట్రవిద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి హేమచంద్ర భాస్కరరావుగారును కూడ ఉపన్యసించారు.

జూన్ 11 ఉదయం భారతజాతీయ కళామండలివారి గ్రంథాలయమును మిక్కిలినేని గురవంతరావుగారు ప్రారంభిస్తూ గ్రంథాలయాల ప్రాముఖ్యం వివరించారు.

హిందూపురం

లేపాక్షి ఆఫీసు పుస్తకములలో సర్వే వెంకయ్య, చూకం రామలింగయ్యగార్లు ఇళ్లపోరాటాలేశారు. వెంకటయ్యగారి ఇంట్లో 180 సెర్ల బియ్యం, ఎన్నో తూకపు మిట్టుగుడ్డలు పట్టుకొన్నారు. రామలింగయ్యగారిఇంట్లో, 7 మూటల మిట్టుగుడ్డలను పట్టుకొన్నారు. కేసు అవుతున్నవి.

ఆగ్రహంగా గుంపులు కొంగవ్యాపారస్థులకిచ్చివేయుటకు శిరివారపురంలో అధికారులు 10 మంది కన్ట్రోలు లైసెన్సులు ఏర్పాటు చేశారు.

విజయనగరం

విజయనగరం సంస్థానం కలెక్టరు ఆనంతరామన్‌గారు 4 నెలల సెలవు పుచ్చుకొని వెళ్లినారు. 7 తేదీన వారిస్థానే ఏ. రామకృష్ణన్‌గారు చార్జు తీసుకున్నారు.

విశాఖపట్నం

చుట్టల పనివారలు హెచ్చు కూలి కావలెనని 11 తేదీన పని మాని సమ్మెకట్టినారు. జెయ్యి చుట్టలకు 1-2-0 ఇవ్వకపోవని కోరినారు. కాని వర్తకులు 1-4-0 ఇవ్వ నిశ్చయించగా సమ్మె మానివేసినారు.

పొగాకు వర్తకులు 10 తేదీన దుకాణాలు మై వ్యాపార విషయములు చర్చించుకొని కొన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

బంగాళా దుంపలకు, పంచదారకు ఈ ఊరిలో కొటాలేకుండా ఉన్నది.

అనకాపల్లి

గౌడగ్రంథాలయం 2-వ వార్షికోత్సవ సూరెపల్లి రామచంద్రశాస్త్రిగారి అధ్యక్షతన 10 న జరిగింది. గబ్బూరి వేంకటసుబ్బారావు, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, గ్రంథి కన్నయ్య మున్నగు వారు ఉపన్యసించారు.

హొసపేట

నాగేనహల్లి, దులపనుకి, కొంకినాయకనహల్లి మొదలైన యీ చుట్టుప్రక్కల గ్రామాలలో కలగూరన్నయన హనుమాన్ గ్రామంలో హనుమాన్ జాత్ర జరపరాదని అధికారులు 144 సెక్షన్ క్రింద ఉత్తర్వులకు నోటీసు ఇచ్చినారు.

తిరుత్తణి

సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవాలయ ఉద్ధరణ సంఘ సమావేశం నిన్న (మద్రాసు) డాక్టరు యం. గురుస్వామి మొదలియారుగారి అధ్యక్షతన జరిగింది. ఉద్ధరణ ఏర్పాట్లు నిశ్చయించుకున్నారు.

తిరుత్తణి, రామకృష్ణరావు జూనియర్, ఆర్కాడుకుప్పం, అత్తిపాంచేరిపేట గ్రామాదులలోని హైయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్లలో నిర్బంధ ఉచితప్రాథమిక విద్యాభ్యాసం చేయించడానికి యీసాలు జిల్లాబోర్డువారు తీర్మానించారు.

కంచి కృష్ణమశెట్టిగారు అధ్యక్షుడగను, సి. నరసింహులు నాయుడుగారు కార్యదర్శిగను తిరుత్తణి తాలూకా వస్త్ర విక్రేతల సంఘము ఏర్పాటైనది.

శ్రీకాకుళం

కుసుమహారనాథ నాట్యమండలి 3 వ వార్షికోత్సవం బి. వి. ఆర్ రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. విశ్వనాథ కవిరాజు కిర్రిగానుగ, భాగ్యాన్వేషి ప్రదర్శించారు.

బళ్లారి

బళ్లారిజిల్లా పునర్నిర్మాణ సంఘంవారు జూన్ 18 న లేకూరి సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన సమావేశమైనారు. టి. యం. పంచయ్యగారు ఆర్థిక సంఘ సహాయ కార్యదర్శిగను, టి. యస్. సుబలింగప్పగారు సంఘ సహాయ కార్యదర్శిగను ఎన్నిక అయినారు. అనంతరం వి. అనంతాచారిగారి అధ్యక్షతను ఖాదీ పనివాళ్ల సమావేశము జరిగినది.

జిల్లా కర్ణాటకసంఘ కార్యవర్గం జూన్ 17 న కె. విశ్వనాథప్పగారి అధ్యక్షతన సమావేశమైనది. బళ్లారిలో కన్నడ పాఠశాల పెట్టుటకు తాలూకాశాఖాసంఘాలు స్థాపించను నిశ్చయించారు.

తెనాలి

పట్టణ కేంద్ర కార్మిక కాంగ్రెసు సంఘ సభ్యుల సమావేశం ఇస్మాయిల్ సాహెబు గారి అధ్యక్షతను జరిగింది. మాదల రత్తయ్యగారు అధ్యక్షుడుగను, షేక్ జిలాల్, తాడిబోయిన సుబ్బారావు, షేక్ మస్తాన్ సాహెబు, సమ్మెకి రాధాకృష్ణమూర్తి, బ్రహ్మయ్య, బొల్లాకృష్ణమూర్తి, మల్లంనేని వెంకటేశ్వర్లగారలు సభ్యులగను కార్యవర్గం ఏర్పాటైనది.

కీ॥శే॥ మహాకవి, శిల్పి రిజ్వాన్ కొలూరు సూర్య నారాయణా చార్యులు గారి స్మారకసభ కొయ్యూరు సింహాచలమూర్తిగారి అధ్యక్షతన జరిగినది.

పొన్నూరు

హరిజనపాలెంలో యిద్దరికి కలరా లగిలినది.

నిడుబ్రోలు

ఇంగ్లీషుయోగిటారీ బీరా హాలులో 11 రాత్రి మొదటిఆటు ఆనంతరం ఆకస్మికముగ చనిపోయి పడిపుండెను. కావుగు క్షత్రియ కులస్థురాలు, పేరు నీలమ్మ అని తెలుస్తున్నది.

ఏలూరు కాలేజికమిటి

ఏలూరు, జూన్ 17: ఏలూరు కాలేజి కమిటీవారు జెడ్పీ చైర్మన్ పోలాలరెడ్డిగారిని సర్వేనంబాడి సభ్యులుగా కో ఆప్ట్ చేసుకొన్నారు. కాని, వీలుకానందున తాము దత్తత్తేరు సంగీకరింప జాలమని గోపాలరెడ్డిగారు తెలిపారు.

గాయపడ్డవారి కథనం

బాపట్లనుంచి డి. వి. నారాయణగారు ఇలా వ్రాస్తున్నారు:— గాంధీచౌకులో ఈ 11 సాయంత్రం సభ జరిగింది. నేను కాంగ్రెసుపార్టీకిగాని, కమ్యూనిస్టుపార్టీకిగాని సంబంధించినవాణ్ణికాను. ఉపన్యాసం వినడానికి బజ్లాను. అధ్యక్షులు హడావుడిగా కమ్యూనిస్టులు వచ్చి పెద్దగల్లంతుగా కేకలుపెట్టి గోలచేస్తూ సంకర్షణాల్లో దుర్వాలు. నా ముందుమీద (నన్ను పైభాగాన) బెబ్బతగిలి పెద్ద గాయం అయింది. చిన్న పొంగుసున్నాను.

సత్తెనపల్లి సభలో అల్లరి

గుంటూరు జిల్లా పైరుకాంగ్రెస్ సహాయ కార్యదర్శి బి. సత్యనారాయణ రెడ్డిగారు ఇలా వ్రాస్తున్నారు: సత్తెనపల్లి చేనేత పారిశ్రామికులు ఈ 11 న సాలెపేటలో అయిదుల సుబ్బారాయుడుగారి అధ్యక్షతన సభ జరిపారు. శ్రీ దరువూరి కేదయ్యగారు సభ్యుల కోరికపై మంచిమాట సభికులకు చదువుతుండగా, కామ్రేడ్ కోటారామశాస్త్రిగారు లేచి పత్రికలు కొన్ని శుద్ధంగా నీదంగా వ్రాసినవనీ, చదవమనికి వీలులేదని కొందరు కమ్యూనిస్టులతో గల్లంతుచేశారు. మీకు అభిప్రాయభేదాలు వుంటే గ్రామ్యంగా సభ చేసుకోటం ఉచితంగాని, సభలో అల్లరి చేయడం ఏమాత్రం తగదని అధ్యక్షులు చెప్పారు. కాని అప్పటికి కమ్యూనిస్టులు అల్లరిచేయడమేగాక సభ ముగించారు.

స్త్రీల ట్రైనింగ్ స్కూల్

బాపట్లనుంచి పొన్నూరుకు మార్పు

బాపట్ల, జూన్ 15: ఇక్కడి ఎ. యన్. గర్ల్స్ ట్రైనింగ్ స్కూలు బాపట్ల బోర్డు హైస్కూల్ హాస్టలు భవనములో ఉంటున్నది. హైస్కూలు భవనాలు స్వంత సొమ్ము కొరకాలకు ఇచ్చినందున స్త్రీల ట్రైనింగు స్కూలును పొన్నూరులో ఏర్పరచారని రూఢిగా తెలుస్తున్నది.

తుంగభద్ర ప్రాజక్టు

ఆదవాని, జూన్ 14: తుంగభద్ర ప్రాజక్టు స్పెషల్ కలెక్టరు టి. యన్. యస్. రాఘవన్, ఐ. సి. యస్., ఇవ్వాళ వచ్చారు. ఇక్కడ కొన్ని రోజులు మకాం చేసి ప్రాజక్టు కింకి వచ్చే గ్రామాల పరిస్థితులు తెలుసుకుంటారు. ప్రాజెక్టుపనులు చురుకుగా జరుగుతున్నవి.

అనంతపురం కాలేజి

అనంతపురం, జూన్ 18: ఇక్కడి కళాశాల నేడు మొదలైనది కాని ఆంధ్ర తరగతులు లేక కళాశాలా ప్రత్యేకతను, హాస్టలు లేక వసతి సౌకర్యమూ లేనందున విద్యార్థులకు ముఖ్యంగా నిరుత్సాహం కలుగుతున్నది.

సేవింగ్స్ సర్టిఫికెట్ల అమ్మకం

నిర్బంధపథకం ఆపుకూ ఉత్తర్వు

నిడుబ్రోలు, జూన్ 14: ఒంగోలు తాలూకాలో సేమవల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొనిపించుటానికి రెవిన్యూ అధికారులు పెడుతున్న నిర్బంధాలను గురించి యన్. సి. రంగా, అనంతశయనం ప్రభృతులు కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసియున్నారు. నిర్బంధ విధానమును ఆపుకూ ఉత్తర్వు చేసినట్లు ప్రభుత్వంవారు రంగాగారికి తెలిపినారు.

విద్యార్థి కాంగ్రెస్ ఆర్గనైజర్లు

లేనాలి, జూన్ 14: ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో కొత్త సంవత్సరానికి ఈ జిల్లా ఆర్గనైజర్లను నియమించారు. కృష్ణా: పి. హెచ్. వేంకటేశ్వరరావు, కె. కృష్ణారెడ్డి, గుంటూరు: జె. పాండురంగారావు, కె. వేంకటరామయ్య; గోదావరి: బి. పేరుచంద్రభాస్కరరావు, వంగా వేంకటరావు, కె. కృష్ణారెడ్డి; కర్నూలు, బళ్లారి: ఎ. యస్. ఆర్. కృష్ణరావు; కడప: చివుకుల వెంకటేశ్వర్లు; విశాఖ: కె. సత్యనారాయణశాస్త్రి; నెల్లూరు: యస్. శ్రీరామమూర్తి; అనంతపురం: జి. అశ్వత్థప్ప; చిత్తూరు: యం. శ్రీనివాసులు రెడ్డి; పి. మునిరెడ్డిగార్లు.

సభల్లో అల్లరి

ప్రజల అసంతృప్తి

బాపట్ల, జూన్ 12: జాతీయ కళామండలివారు చివుకుల వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను నిన్న సభ చేశారు. అధ్యక్షులు అంతర్జాతీయ విషయములను మాట్లాడుచుండగా కొందరు వచ్చి గల్లంతుచేశారు. గాజులు రువ్వడం ప్రారంభించారు. సభకు వచ్చిన పోలీసాధికారి నారాయణ అనే ఆయన పక్షమునుండి బలమైన దెబ్బతగిలింది. ఇటువంటి క్రూరకృత్యాలవల్ల లాభంలేదనీ, సభలో గల్లంతు పనికిరాదనీ పౌరులు బుద్ధి చెప్పారు. రాత్రి 10 గంటలకు 'జాతీయ బుర్రకథ, సుబ్బులుపార్టీవారు చెప్పారు. గల్లంతుచేసినవారు కమ్యూనిస్టులని తెలుస్తున్నది.

గాయపడ్డవారి కథనం

బాపట్లనుంచి డి. వి. నారాయణగారు ఇలా వ్రాస్తున్నారు:— గాంధీచౌకులో ఈ 11 సాయంత్రం సభ జరిగింది. నేను కాంగ్రెసుపార్టీకిగాని, కమ్యూనిస్టుపార్టీకిగాని సంబంధించినవాణ్ణికాను. ఉపన్యాసం వినడానికి వెళ్లాను. అధ్యక్షులు హడావుడిగా కమ్యూనిస్టులు వచ్చి పెద్దగల్లంతుగా కేకలుపెట్టి గోలచేస్తూ సంకర్షణాల్లో దుర్వాలు. నా ముందుమీద (నన్ను పైభాగాన) బెబ్బతగిలి పెద్ద గాయం అయింది. చిన్న పొంగుసున్నాను.

ఖాది కొనుగోలు-నూలుమార్పిడి పద్ధతి

జులై 1 నుంచి అమలు

అ. భా. చ. సంఘ కార్యదర్శి ఇలా వ్రాస్తున్నారు

త్రి గాంధి మహాత్ముల గురువర్యుల స్వాతంత్ర్యోద్యమ సిద్ధాంతము ప్రకారము ఖాదీ బంధించిన అన్ని సంస్థలలోను జులై 1 నుంచి అమలులోనికి వచ్చును. అనగా ఖాదీ కొనుగోలు చేయదలచినవారు లోగడవలె కేవలము కొఱ్ఱుకునుకు మాత్రము ఖాదీని పొందజాలరు. వారు కొంత ప్రతి పరూపాయల ఖరీదుగల ఖద్దరుకు తాము పడికిన ఒక్క చిలపనూలు చొప్పున షెడ్యూలు కిమ్మనుకు యిచ్చి మిగిలినది కొఱ్ఱుకూపకముగాయివ్వవలసియుండును ఇది కనిష్ఠ ప్రమాణము. ఇంతకంటె ఎక్కువ నూలు ఎంత యిచ్చినను గూడ తీసుకొనబడును.

శ్రీనరసింహస్వామి బ్రహ్మోత్సవం

తిరువళిక్కేణి

22 వ తేదీ గరుడోత్సవం ఉదయం 6-12 మధ్య. 24 వ తేదీ సాయంత్రం హనుమంతవాహన సేవ 26 వ తేదీ రథోత్సవం ఉదయం 8-10 మధ్య 28 అవరోహణం రాత్రి 11.

ఏలూరు

కాంగ్రెసు సమితివారు ఈ 17 న పెద్ద ఊరేగింపు చేశారు. మాగంటి బాపినీడు గారి అధ్యక్షతను సభ జరిగింది. మూలూరు రంగయ్య, వేముల కూర్మయ్య, చుండూరి రత్నమ్మ, డాక్టర్ గుర్జిగాల రాజశేఖరరావు, లెంటు అప్పలస్వామి, పులి గంగాధరరావు గార్లు మాట్లాడారు.

యువజన సంఘంవారు ఈ 15 న ఈ సందర్భంలోనే సభ జరిపారు.

మదరాసు రేడియో

జూన్ 22 శుక్రవారం

(వి. యు యం. 211 మీ.) ఉ॥ 8.30, మ॥ 2.30 మీనాక్షి కృష్ణమూర్తి. మ॥ 1.0 మహిళా మండలి (తెలుగు) మ॥ 2.10; సా॥ 7.15 సి. వి, కృష్ణమూర్తి. మ॥ 3.0; సా॥ 4.30 యం. ఏ. నరసింహాచారి. 5.30 యస్. వి. యస్. నారాయణన్. రా॥ 8.0 వ్యక్తి విశ్వరూపము - ఆత్మపరిజ్ఞానము - (శ్రీ కోరాడ రామకృష్ణయ్యచే తెలుగు ప్రసంగం) రా॥ 8.15 రాగాలాపనం (వి. వెంకట్రామన్) రా॥ 10.0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2.5 తెలుగులో వార్తలు. సా॥ 5.50 రసక రంగిణి సా॥7.15 గ్రామీయులకై తెలుగులోప్రసారం. రా॥ 9.30 కే. యస్. మహాదేవన్.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0; రా॥ 8.0 వి. ఏ. పళనియప్ప అయ్యర్. సా॥ 6.0; రా॥ 10.0 కంజీపురం వి. గంగాధరంపిళ్లై (నాగస్వరం) రా॥ 8.15 యం. యస్. నటరాజపిళ్లై (మురళి)

పుట్టు గ్రుడ్డికి తప్ప
సిల్వర్ ఐడ్రాప్స్ (రిజిస్టర్డు)

అన్నిరకముల కంటిజబ్బులకును అద్భుతమగు మందు. కండ్లకలక, మెయోషియా కంటిలోపిస్సు, కరాటిటిస్, చత్వారము, మెచ్చులా, పర్పులెంట్ మొదలైన వాటినన్నిటిని నూటికి నూరు నయముచేయును. సాధారణ పటుత్వము గలది. చిన్నది రు. 2/4-లు. పెద్దది రు. 4/- ప్రత్యేక పటుత్వముకలది రు. 10/-. పోస్టేజి అదనము. ప్రతిచోటను ఏజంట్లుకావలెను.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: 2 (2-57)
J. GRANDSON & CO., (A. P.)
Head Office:—Amritsar.

నోటీసు

నా దత్తత తండ్రి వారు నాగభూషణంగారు ది 23-5-1945 సం॥ తారీఖుగల ఆంధ్రపత్రికలో తెలిపిన నోటీసులకు సంగతులకు జవాబు:— నేను విచ్చలవిడిగా సంచరించుచున్నాను అని తెలిపిన సంగతి అబద్ధము. సదరు ఆస్తి నా దత్తత తండ్రి స్వార్జితపు ఆస్తి అనియు, అందులో నాకు హక్కు లేదనియు తెలిపిన సంగతి సర్వ అబద్ధము. నా దత్తత తండ్రిగారి వుంటలు వున్న యావస్తు స్థిరచరాస్తులన్నా, వ్యాపారమున్నూ, లోకులవల్ల తనకిచ్చిన యావత్ బాకీలున్నూ, నా దత్తత తండ్రి వద్ద వున్న యావస్తు యిచ్చ దలస్తిన్నీ, నగదున్నూ, యావగాస్తిన్నీ, నాకిమ్మని, నా దత్తత తండ్రికిన్నీ నాయింటనుకుటుంబ ఆస్తి కలదు వున్నది. నేనున్నూ నా దత్తత తండ్రిన్నీ కలసి వ్యాపారముచేసి కుటుంబ ఆస్తి వృద్ధిచేసినాము. నాకు సదరు యావదాస్తులు నాకు దక్కు వంశ వారసులు వున్నారు. మరి తా సగవంశం అనగా నా దత్తత తండ్రి తాలూకు వంశంవారు అనగా నా దత్తత తల్లిగారు తదనంతరం నాకు వారసులు వున్నారు. నా దత్తత తండ్రి గ్రహీతవారు గల ఆస్తి యేమియు లేదు. గనుక నా బంధువులకు బాయింటు పార్టు కలకుండ యావదాస్తిన్నీ నా దత్తత తండ్రి ఏర్పాటు అన్యాక్రాంతములు చేసినవి అల్లుడేగాక యింకనూలుగా తెలియచర్చిస్తాను.

చలవాది వెంకటరామాగాంధి,
ఏలూరు. 16-6-45.

బెల్జియంరాజు నిశ్చయం

రాజ్యాధికారం వదలుకోను

బ్రసెల్సు, జూన్ 19: బెల్జియంరాజు లియోపోల్డు సాక్షిజస్టుగుంకి స్వదేశానికి వెళ్లకముందే ఒక కొత్త ప్రభుత్వమును ఏర్పాటుచేసేందుకు యత్నిస్తున్నాడని బెల్జియం ప్రధాని ఆదివారాత్రి ప్రకటించినాడు. బెల్జియంరాజు రాజ్యాధికారం వదలుటానికి నిశ్చయించియున్నాడని తదనుగుణంగా కొత్త ప్రభుత్వ ఏర్పాటును స్థాపించుటకు తలపెట్టియున్నాడనీ వార్త తెలుపుకొంది. ఇందుకుగాను లియోపాల్డురాజు అనుచరులు కొందరు యత్నిస్తున్నారట. (రాయిటరు)

WANTED

TWO INSTRUCTORS AND one Instructress (Telugu knowing) with Y. M. C. A. Physical Training (Higher grade).

One Drawing Master with 'A' Group certificate in Drawing with T. T. C. of Higher grade.

Appointment for one year and may be continued if found satisfactory.

State Service and Terms (Christians preferred).

Apply to:

Head Master,
U. L. C. M. TRAINING SCHOOL,
RAJAHMUNDRY.

ఈ సుప్రసిద్ధాంజనము
మచ్చలేకుండ
మీ నున్నను



ప్రతి గృహములోను జంబుక్ పెట్టి ఉండుట అవసరము

మీ తెంత జాగ్రత్తగా నున్నను గృహములో క్రిమిదోషములు సంభవించును. పిల్లల మోకాళ్ళ పుళ్ళు, కాలిపుళ్ళు, కొట్టుకపోయినపుళ్ళు కారుయిరాలతో గప్పబడవేయుదురు. అట్టిపుళ్ళు జంబుక్ వాడుడు.

ఏజంట్లు: మెసర్స్ దాదా అండ్ కో., సి. టి., మద్రాసు.
ఎల్లపుడు జాంబుక్ నే వాడుడు.

ZAM-BUK
ఇందు జంతువుల క్రొవ్వు లేదు.

వెంటనే సత్వరమే రాయల్ ఇండియన్ వైమానికదళమునకు సహాయక ఉద్యోగులు

నాన్ కమిషన్డు ఆఫీసర్లకు రాయల్ ఇండియన్ విమానదళమునందు ఒక క్రొత్తగాఱను తెరచిరి. ఇందులో పొందగలుగు శిక్షణ, అనుభవములు విజయవంతమగు సివిల్ జీవనము గడుపుటకు లాభదాయకముగానుండును. రాయల్ ఇండియన్ విమానదళములోని సహాయక ఉద్యోగులబాధ్యత ఇది— భారత వైమానికుల యోగక్షేమములను చూచు వ్యవహారములందు కమాండింగ్ ఆఫీసరులకు సహాయపడుట, యుద్ధానంతరము రాయల్ ఇండియన్ విమానదళపు శాఖలలోనుండనవసరము లేనివారు గవర్నమెంటు ఉద్యోగమును సంపాదించుటకు అవకాశములకలదు. ఏలయనగా, సైన్యములలో పనిచేయువారి నిమిత్తము ప్రభుత్వము అనేక యుద్యోగములను కాళీగా యుంచుచున్నది.

యోగ్యతలు

విద్య: ఇండియన్ యూనివర్సిటీలో బి. ఏ. ప్యాసయి యుండుట కనీసపు యోగ్యత వయస్సు: 20—38 సంవత్సరముల మధ్య. ఆరోగ్యము: వైద్య పరీక్షలో తగినట్టుగాయుండి, ఏ వ్యాధులు లేకుండ యుండవలెను. హోదా: అభ్యర్థులు 2-వ క్లాసు ఎయిర్ క్రాఫ్టమన్‌గా తీసుకొనబడుదురు. తరువాత యాక్టింగు సార్జెంటు హోదాకు ప్రమోటు చెయ్యబడుదురు. శిక్షణ ప్రారంభమగుటతోడనే జీతము ఇయ్యబడును. జీతములు: యాక్టింగు సార్జెంటుకు నెలకు రు. 115 లు. ఫ్లయిట్ సార్జెంటుకు నెలకు రు. 130 లు. వారంట్ ఆఫీసరుకు నెలకు రు. 200 లు. సౌకర్యములు: సహాయక ఉద్యోగులందరకు భోజనము, దుస్తులు, బసఉచితము, వైద్యము ఉచితము, రాయల్ ఇండియన్ వైమానికులకు ఇవ్వబడు ఇతరసౌకర్యములన్నియు ఇయ్యబడును.

దరఖాస్తు చేయు విధము

సమీపములోని రిక్రూటింగు ఆఫీసులో అడుగుటగాని, వ్రాసి తెలుసుకొనుటగాని చేయుడు. రిక్రూటింగు ఆఫీసుల వివరము ఇది:—

మద్రాసు: పురుసైటు లైన్సు హంటర్ రోడ్, పోస్టు.
బెంగుళూరు: కబ్బన్ రోడ్.
తిరుచినాపల్లి: మెయిన్ రోడ్.
బెజవాడ: బందర్ రోడ్.
వేలూరు: 171 అర్సీకన్సు లైన్సు
మైసూరు: గాంధీ స్క్వేర్.

AAA 1944. [illegible]